TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




శనివారం మార్చి 07, 2026 | సంపుటి :01 | సంచిక :48 | కరీంనగర్ | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా నిషేధం

» కర్ణాటక సీఎం సిద్ధరామయ్య..!

» సోషల్ మీడియా చిన్నారులపై దుష్ప్రభావం

**భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

టెక్నాలజీ రంగము రోజు రోజుకు విస్తృతంగా విస్తరి స్తుండడం తో ప్రజలకు పూర్తిగా ఎంటర్టైన్మెంట్, తో పాటు అన్ని రకాలుగా , సమాచారాలు. సకాలంలో చేరుతున్నాయ ని ఎప్పటికప్పుడు ప్రజలు చైతన్యవంతంలో అవుతున్నారని ఆలోచనలో ప్రభుత్వాలు భ్రమలో ఉన్నారు. అదే స్థాయిలో చెడును సైతం అందిస్తున్నామన్న అవగాహన లేకపోలేదు. ప్రధానంగా రకరకాలు యాపులు , ఆకర్షించే విధంగా ఫోన్లో, కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లో విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయి. ఏఐ వంటి మనుషులో ఫోటోలు మార్ఫింగ్ చేస్తూ చెడు సమాచారాలు అందించడం వలన సోషల్ మీడియా పై మక్కువ చూపిస్తున్నారు. వయసుకు తేడా లేకుండా సోషల్మీడియపై అకర్షితు లవుతున్నారు. చిన్న పిల్లలు కొన్ని యాప్ లకు భేట్టింగ్లకు , ఆన్లైన్ గేములకు అబముశుభం తెలియని పిల్లలు బలవుతున్నారు.



ప్రధానంగా 16 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు సైతం సోషల్ మీడియా దాని ద్వారా చెడు ప్రభావం పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తల్లిదండ్రులు ఎంతోకాలంగా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వాలు వాటి పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తూ వచ్చారు. ప్రధానంగా పుట్టిన పిల్లాడి నుండి 16 ఏళ్ల పిల్లలపై అధిక ప్రభావం పడుతుందని గగ్గోలు పెట్టారు. ప్రభుత్వాలు ప్రజలకి సోషల్ మీడియా ద్వారా సమాచారాలను అందించడంతోపాటు వారికి సత్సంబంధాలు పెంచుతున్నామన్న ఆలోచనలు ప్రభుత్వాలు ఉన్నాయి. తప్ప చిన్నారులు చెడు మార్గం వైపు వెళుతున్నారన్న ఆలోచనలో కేంద్రీకరించలేకపోతున్నారు. తాజాగా వీటి ద్వారా పిల్లలు తప్పుడు మార్గాల వైపు వెళు తున్నారని. గ్రహించి. వాటిని అరికట్టాలని కర్నాటక , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలు నూతనంగా జీవో ను తీసుకు రావడం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పుట్టిన పిల్లాడి నుండి వృదుల వరకు నేడు సెల్ఫోన్ లేకుండా ఉండలేకపోతున్నారు.. ఫోన్ ద్వారా సమాచారం అందించడం వరకే బాగుంటుంది. కానీ సోషల్ మీడియా ద్వారా మైనర్ పిల్లల పై చెడు ప్రభావం పడగుదని కర్ణాటకలో 16 ఏళ్లలోపు మైనర్లకు సోషల్ మీడియాను నిషేధిస్తున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించారు. పిల్లలు, టీనేజర్లపై సోషల్ మీడియా దుష్ప్రభావం చూపుతుందనే కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియాలో ఇప్పటికే మైనర్లకు సోషల్ మీడియాపై నిషేధం ఉండగా, ఫిన్లాండ్, యూకే కూడా ఇలాంటి చర్యలు అమలు చేయడానికి కసరత్తు చేస్తున్నాయని ఐటీ మినిస్టర్ ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు.

**తెలంగాణలో సోషల్ మీడియా బ్యాన్...?**

ప్రస్తుతం టీనేజర్లపై సోషల్ మీడియా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు 16 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేశాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాపై ఆంక్షలు విధించాలనే డిమాండ్లు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. ఇలా వరుస పెట్టి పలు రాష్ట్రాలు పిల్లలపై సోషల్ మీడియా నిషేధం గా అడుగులు వేస్తుండటంతో తెలంగాణలోనూ అలాంటి చర్యలే తీసుకోవాలనే డిమాండ్లు వస్తున్నాయి. తెలంగాణలోనూ 16 ఏళ్ల లోపు వారిపై సోషల్ మీడియా బ్యాన్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# యుద్ధం మొదలైనప్పటినుంచి.. 200 మంది చిన్నారులు మృతి



అమెరికా– ఇజ్రాయెల్, ఇరాన్ దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. యుద్ధం కారణంగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. వారిలో చిన్నారులు కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం మొదలైన నాటినుంచి దాదాపు 200 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని తాజాగా యునిసెఫ్ పేర్కొంది. ఇందులో అత్యధికంగా ఇరాన్ లో 181 మంది మరణించినట్లు వెల్లడించింది. లెబనాన్‌లో (7), ఇజ్రాయెల్ (3), కువైట్(1)లో మృతి చెందినట్లు తెలిపింది. యుద్ధాలు పిల్లలు ప్రారంభించరు.. కానీ, మూల్యం మాత్రం చెల్లిస్తున్నారు అని వ్యాఖ్యానించింది. పేజీ 2లో ▶

# మూసీ చుట్టూ నైట్ టూరిజం: సీఎం రేవంత్‌రెడ్డి

• నైట్ టూరిజం అభివృద్ధి: మూసీ పరివాహక ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, అక్కడ వ్యాపార అవకాశాలతో పాటు నైట్ టూరిజం (రాత్రివేళ పర్యాటకం) అభివృద్ధి చేస్తామని సీఎం ప్రకటించారు.



రంగారెడ్డి: మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. "నేను సీఎం అయిన తర్వాత రేషన్ కార్డు ఇచ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలి. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ

•బాధ్యతలు స్వీకరించిన రవిచంద్ర

టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రికుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

## విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: మిత్రుడి కోసం చివరి ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని, నేను కూడా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.. పేజీ 2లో ▶



విద్యపై ప్రత్యేక దృష్టి: పేదలకు ప్రభుత్వం ఇవ్వగలిగే అసలైన ఆస్తి చదువు మాత్రమేనని, అందుకే విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని సీఎం ప్రకటించారు.

## రోజుకో గంట వెచ్చిస్తే..

### ఆరోగ్యం మీ వెంటే: మంత్రి జూపల్లి



ఆదిలాబాద్ కలెక్టరేట్: ఎంత బిజీగా ఉన్నా రోజుకో గంట వెచ్చిస్తూ నడక, వ్యాయామం చేయగలిగితే ఆరోగ్యంగా ఉండొచ్చని రోగాలు దరిచేరే అవకాశం తక్కువని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజలకు సూచించారు. మంత్రి జూపల్లి శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. తొలుత నెరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభించారు. ఆ తర్వాత కలెక్టరేట్ సమావేశ మందిరానికి చేరుకుని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్మల్, మంచిర్యాల, 2లో

## మండలిలో ప్రతిపక్ష నేత బొత్సకు అస్వస్థత


2లో..

## శంషాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు 12 విమానాలు రద్దు



హైదరాబాద్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో విమానాల రద్దు కొనసాగుతోంది. శంషాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన 12 విమానాలు రద్దయ్యాయి. అదే సమయంలో గల్ఫ్ దేశాల నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మరో 12 విమానాలు కూడా రద్దయ్యాయి. ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన, వెళ్లాల్సిన విమానాలు రద్దు అయినట్లు అధికారులు తెలిపారు.

## 'తిరువూరు' వివాదాలు

### ముగిసిపోయినట్లే: ఎమ్మెల్యే కొలికపూడి


2లో..

## వైకాపా ఆర్థిక విధ్వంసంతో ఏపీ 30 ఏళ్లు వెనక్కి: పవన్



అమరావతి: వైకాపా ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై శాసనసభలో ఆయన మాట్లాడారు. "గత ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల మేర అప్పులు మాపై ఉంచి వెళ్లింది. రూ.35 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. మేము రూ.25 వేల కోట్ల బిల్లులు చెల్లించాం.

## లైకుల కోసం లైఫ్ రిస్క్ చేయొద్దు: సీపీ సజ్జనార్



హైదరాబాద్: లైకుల కోసం లైఫ్ రిస్క్ చేయొద్దని యువతకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హితవు పలికారు. కదులుతున్న రైలు నుంచి వేలాడుతూ రీల్ చేస్తుండగా స్తంభం ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. ఆ వీడియోను 'ఎక్స్'లో పోస్టు చేసి సజ్జనార్ హెచ్చరించారు. పేజీ 2లో ▶

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 07, 2026

# సంపాదకీయం

## వీడని వలసవాద మనో బంధాలు!

కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలలో పేర్ల మార్పు, విగ్రహ ప్రతిష్ఠాపన ప్రాధాన్యం పొందుతున్నాయి. ప్రతి నెలా కాకపోయినా మూడు నాలుగు నెలలకోసారి ఒక నగరం లేదా ఒక రోడ్డు పేరు మార్పును ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. హిందీ భాషలో ఉన్న పేరుతో ఒక కొత్త చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టడమో లేదా ఆమోదించడమో జరుగుతోంది. ఎక్కడో ఒకచోట ఒక కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తోంది. వలస పాలన అవశేషాలను తొలగించడం లేదా మొగల్ చరిత్ర గుర్తులను తీసివేయడం పేరిట ఇవన్నీ జరుగుతున్నాయి.పది రోజుల క్రితం రాష్ట్రపతి భవన్ ఆవరణలో ఎడ్విన్ లూట్యెన్స్ విగ్రహం స్థానంలో సి.రాజగోపాలాచారి ప్రతిమ నేర్పాటు చేశారు. న్యూఢిల్లీ నగర నిర్మాణ శిల్పి లూట్యెన్స్. రాజాజీగా సుప్రసిద్ధుడైన చక్రవర్తుల రాజగోపాలాచారి భారతదేశ చిట్టచివరి గవర్నర్--జనరల్, ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి, ముఖ్యంగా మహాత్మాగాంధీ 'మనస్సాక్షి సంరక్షకుడు' (జశీఅ-ం౯ఱవఅ౯వ ౯వవజూవతీ)గా సువిఖ్యాతుడు. 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో గౌరవించింది. రాష్ట్రపతి భవన్ ఆవరణలో రాజాజీ విగ్రహ ప్రతిష్ఠాపన ఆయన సమున్నత చరిత్రను జాతి జ్ఞాపకం చేసుకుంటున్న తీరుకు ఒక ఉదాత్త తార్కాణం. ఈ సంస్మరణను, ఎలా భావిస్తున్నారు అనేదే సమస్య. జాతీయవాద సంబంధితమైనదని వివరిస్తున్నప్పటికీ వలసవాద పాలన దుష్ప్రభావాల నుంచి విముక్తి సాధనకు అదొక స్ఫూర్తిదాయక చిహ్నమని ఘంటాపథంగా చెప్పారు ప్రతిష్ఠాపకులు. రాష్ట్రపతి భవన్‌లో ఆ సౌధ వాస్తు శిల్పి లూట్యెన్స్ ప్రతిమను తొలగించడంపై సహజంగానే సణుగుడు విన్పించింది. కొంతమంది తీవ్ర విమర్శలూ చేశారు. అయితే ఆ విమర్శలు, ఆక్షేపణలు జాతి వ్యతిరేకమైనవని, వలసవాద బానిసత్వానికి గుర్తులని సామాజిక మాధ్యమాలలో పలువురు ధ్వజమెత్తారు. లూట్యెన్స్ న్యూఢిల్లీ నగర నిర్మాణశిల్పి కదా అని అన్నప్పుడు భారతీయుల గురించి ఆయన అభిప్రాయాలను ఏకరువు పెడుతూ న్యూఢిల్లీ వాస్తుశిల్పి ఒక జాత్యహంకారవాది అని వర్తమాన జాతీయవాద ధోరణులను సమర్థించేవారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లెక్కన, గతించిన కాలంలోని మన నాయకులు ఎంతమంది విశాల, మానవతా భావాల పరీక్షలో నెగ్గుతారు?అదలా ఉంచితే స్వాతంత్ర్యానంతర, ముఖ్యంగా మన వర్తమాన నాయకుల వలసవాద వ్యతిరేకతను నిశితంగా చూడవలసిన అవసరమున్నది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వ చారిత్రక దృక్పథం, విధాన నిర్ణయాలు, సాంస్కృతిక ఆసక్తులు, ప్రతిపాదిత చట్టాలు, ఆర్థిక అజెండా... అన్నీ వలస పాలకుల విధానాలు, వ్యూహాలు, పద్ధతులకు అనుగుణంగా ఉన్నవే.వలసవాదం విషయంలో బయటి మనిషి వర్సెస్ లోపలి మనిషి అంటే విదేశీయులు వర్సెస్ దేశీయులు అన్న వాదన సహేతుకమైనది కాదు. ఎందుకంటే వలసవాదులు ఎవరు (దేశీయులా, విదేశీయులా) అన్న ప్రశ్న వలసవాదం నిజమైన స్వభావాన్ని అర్థం చేసుకునేందుకు తోడ్పడదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఆ ప్రశ్న వలసవాదం నిజస్వభావాన్ని కప్పిపుచ్చుతుంది. వలసవాదం ఒక సాంస్కృతిక--ఆర్థిక వ్యవస్థ. ప్రజలను సంపూర్ణంగా నియంత్రించే వ్యవస్థ. అవసరమైతే వారిని పూర్తిగా కకావికలు చేయగల శక్తిమంతమైన అధికార వ్యవస్థ. వలసవాదం ప్రజలకు ప్రాథమిక హక్కులను నిరాకరిస్తుంది. శిక్షా స్మృతి, నేర విచారణా స్మృతి మొదలైన వలస పాలకుల కాలం నాటి చట్టాల స్థానంలో 2023లో భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలను తీసుకువచ్చారు. అయితే ఆ చట్టాలలో మార్పులు సారహీనమైనవని న్యాయశాస్త్ర కోవిదులు కొట్టివేశారు. ఈ సంహితలలోని కొన్ని కొత్త నిబంధనలు వలస పాలనా కాలం నాటి చట్టాలలోని నిబంధనల కంటే కూడా ప్రగతి నిరోధకమైనవని వారు స్పష్టంగా ఎత్తి చూపారు. చట్టాల పేర్లు మార్చారు కానీ ఆ పేర్ల మార్పుతో పాటు రాజ్య వ్యవస్థలో, పౌరుల మధ్య సంబంధాలలో మార్పేమీ రాలేదు.ఇటీవల న్యూఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్--2026 వద్ద ప్రధానమంత్రికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అర్ధనగ్న నిరసన ప్రదర్శననే చూడండి. కాంగ్రెస్ కార్యకర్తల తీరు ఎలా ఉన్నప్పటికీ వారి నిరసన జాతి ప్రయోజనాలకు ఏ విధంగానూ వ్యతిరేకమైనది కాదు, దేశ ప్రతిష్ఠకు భంగకరమైనది కానే కాదు. ప్రజలు ఆగ్రహావేశాలతో నిర్వహించే నిరసన ప్రదర్శనలకు వలస పాలకులు, నిరంకుశ ప్రభుత్వాలు మాత్రమే భయపడతాయి. ఏఐ సదస్సు వద్ద నిరసన ప్రదర్శన కారణంగా అరెస్టయిన కాంగ్రెస్ కార్యకర్తలలో కొంత మంది ఇప్పటికీ జైలులోనే ఉన్నారు. వారికి బెయిల్ మంజూరు చేసేందుకు కోర్టు ఆమోదించడం లేదు.ఇరుగుపొరుగువారి భూములలోకి ప్రవేశించడం, వాటిని స్వాధీనం చేసుకోవడం, అక్కడి చెట్టూ చేమా, కొండా కోనా, వాగు, వంక, నదిని, మరీ ముఖ్యంగా తోటి పౌరుల జీవనరీతులను ధ్వంసం చేయడం... ఇదంతా ఊరి ప్రజల శ్రేయస్సుకు, దేశ ప్రయోజనాలకు అని గంభీరంగా చెప్పడమనేది వలసవాద--పెట్టుబడిదారీ వ్యవస్థల మరో కుతంత్రం. గ్రేట్ నికోబార్ దీవిలో ఇప్పుడు జరుగుతున్నది కూడా ఇదే సుమా! ఆ దీవిలో, 130 చదరపు కిలోమీటర్ల అటవీ భూమితో సహా 166 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలోని భూములలో పర్యావరణాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు. ప్రభుత్వం ఈ నిర్వాకాన్ని చేసిన తీరు పూర్తిగా-- అవును, ఎటువంటి మినహాయింపు లేకుండా, వలసపాలనా సంబంధితమైనదే. నిజమే, గ్రేట్ నికోబార్ మన భారత్‌లో భాగమే. అయితే ఆ దీవి, అక్కడి ప్రజలు ప్రభుత్వాల సంరక్షణలో ఉంటూ వచ్చారు. వారికి రక్షణ కల్పించడమంటే వారి జీవనరీతులు, పర్యావరణాన్ని అర్థం చేసుకోవలసిన అవసరమున్నది. ఈ వాస్తవాన్ని విస్మరించి పర్యావరణాన్ని సామాజిక జీవనరీతులను నిర్మూలించడం వలసవాద క్రూరత్వం కాక మరేమిటి? గ్రేట్ నికోబార్ ప్రజలకు మనం బయటి మనుషులమే. వారి భూభాగాలను స్వాధీనం చేసుకున్న వలసకారులమే.భారత ప్రజలను కుల మతాలు, ఇతర సంకుచిత అంతరాల ప్రాతిపదికన విడదీయడమే వలస పాలకుల అజెండాగా సదా ఉండేది. మతం పేరిట హిందువులు, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించారు. ఉభయ మతస్థులూ సామరస్యపూర్వకంగా తమ విభేదాలను పరిష్కరించుకోవడానికి వీలు లేకుండా చేశారు. ఇందుకుగాను ఒకరిపై ఒకరికి విద్వేషాలు పుట్టే విధంగా చరిత్రలు రాశారు. హిందువులు, ముస్లింలు ఒకరితో ఒకరు పోరాడుకున్నప్పుడు వలస పాలకులు పరమానందభరితులయ్యారు. ప్రస్తుత పాలకుల ప్రోత్సాహంతో చరిత్రను తిరగరాస్తున్న తీరుతెన్నులు మత సామరస్యానికి దోహదం చేసేవిగా లేవు. వలస పాలకుల హయాంలో కంటే ఘోరమైన పక్షపాతాలు చరిత్ర రచనలో ప్రస్తుతం వ్యక్తమవుతున్నాయి. పాఠ్యపుస్తకాలలోను ప్రజా చర్చలలోను ఈ ధోరణులు ప్రబలమవుతున్నాయి. వలస పాలకుల పక్షపాత వైఖరులే మరో విధంగా ఇప్పటికీ కొనసాగుతున్నాయి. కాకపోతే ఆ కాలంలో పాలకులుగా శ్వేత జాతీయులు ఉంటే ఇప్పుడు హిందూత్వవాదులు ఉన్నారు. ఈ పాలకులు స్థానికులే కనుక వారి మద్దతుదారులు దుర్బల ముస్లింలపై దాడులు జరుపుతున్నారు. ముస్లిం ఆరాధనా మందిరాలు వాస్తవంగా హిందూ ఆలయాలే అన్న వాదనతో న్యాయస్థానాలలో ముస్లింల హక్కులపై పోరాటాలు చేస్తున్నారు. సాంస్కృతిక రంగంలో కూడా ఈ ఆధిపత్యవాద దాడులు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారతీయ సంస్కృతిని అర్థం చేసుకోవడంలో వలస పాలకులు ప్రోత్సహించిన పద్ధతులనే ఈనాటి సంకుచిత వాదులు అనుసరిస్తున్నారు. మేధో నిష్పాక్షికతకు తిలోదకాలు ఇచ్చివేస్తున్నారు. స్వతంత్ర ఆలోచనలను అణచివేస్తున్నారు. ప్రజల మధ్య కృత్రిమ విభజనలు సృష్టించడంలో నాటి బ్రిటిష్ వారితో నేటి పాలక వర్గాలూ పోటీపడుతున్నాయి. వలస పాలకులు అధికారాన్ని పూర్తిగా తమ చేతుల్లోనే కేంద్రీకరించుకున్నారు. ఆ పాలనా పద్ధతులనే భారత ప్రభుత్వమూ అక్షరాలా అనుకరిస్తున్నట్టుగా కనిపిస్తోంది. బ్రిటిష్ వలస పాలకులు సమాఖ్య పాలనా పద్ధతిని ప్రోత్సహించలేదు. కేంద్రీకృత పాలనే చేశారు. ప్రజాస్వామిక ఆరాటాలను కఠినంగా అణచివేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అలానే వ్యవహరిస్తోంది.మనం వలసవాద మనస్తత్వాన్ని వదిలించుకోవాలి. అందుకు గతాన్ని మంచి చెడుల సరళ సమ్మేళనంగా కాకుండా ఒక సంక్లిష్ట వాస్తవంగా గుర్తించాలి. ప్రజల అనేకానేక విభిన్న అనుభవాలు కొన్నిసార్లు ఏకమవుతూ మరికొన్నిసార్లు పరస్పర విరుద్ధమవుతుంటాయనే బహుముఖ వాస్తవాన్ని మనం అర్థం చేసుకోవాలి.

## 'తిరువూరు' వివాదాలు ముగిసిపోయినట్లే: ఎమ్మెల్యే కొలికపూడి

మొదటిపేజీ తరువాయి

అమరావతి: 'తిరువూరు' వివాదాలు ముగిసిపోయినట్లేనని, గతం గతః అని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. అసెంబ్లీ లాబీలో ఏపీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆయన కలిశారు. నియోజకవర్గంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు, ఎంపీ కేశినేని చిన్నితో వివాదంపై చర్చించారు. కొలికపూడికి తాను చెప్పాల్సింది చెప్పానని పల్లా తెలిపారు.

తన నియోజకవర్గంలో ఎంపీకి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తానని, ఆయన నుంచి కూడా అదే ఆశిస్తానని కొలికపూడి అన్నారు. తన చర్యలు పార్టీకి ఇబ్బంది కలిగించినందుకు చింతిస్తున్నానని, ఇకపై పునరావృతం కాకుండా జాగ్రత్తపడతానని తెలిపారు. ఇకపై ఏ సమస్య ఉన్నా జోనల్ కో ఆర్డినేటర్, జిల్లా పార్టీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాజకీయాల కోసం కులం కార్డు తీయడం తన అభిమతం కాదని స్పష్టం చేశారు. ఈ విధానానికి తాను పూర్తి వ్యతిరేకినన్నారు. తన చుట్టూ ఉన్న ఒకరిద్దరు, ఎంపీ చుట్టూ ఉన్న ఒకరిద్దరి వల్ల ఇప్పటి వరకు సమస్యలు వచ్చి ఉండొచ్చని, తన వైపు నుంచి అలాంటి సమస్యలు ఇకపై పునరావృతం కావని స్పష్టం చేశారు.

## వైకాపా ఆర్థిక విధ్వంసంతో ఏపీ 30 ఏళ్లు వెనక్కి: పవన్

మొదటిపేజీ తరువాయి

వైకాపా ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నిధులు నిరుపయోగమయ్యాయి" అని అన్నారు.

"జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. ఈ పథకానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ 5 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. న్యాయశాఖకు కూటమి ప్రభుత్వం చాలా ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా కోర్టు భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి" అని పవన్ అన్నారు. వైకాపాలోని కొందరు ఇష్టం వచ్చినట్లు తిట్టి కులం వెనుక దాక్కుంటున్నారని పవన్ ఆరోపించారు.

## లైకుల కోసం లైఫ్ రిస్క్ చేయొద్దు: సీపీ సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

"సోషల్ మీడియాలో వైరల్ కావాలని యువత స్టంట్లు చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. నడుస్తున్న రైలుకు వేలాడుతూ వీడియోలు తీయడం ప్రమాదకరం. లైకులు, వ్యూస్ కోసం ప్రాణాలను పణంగా పెట్టొద్దు. ప్రమాదకరమైన స్టంట్లు చేస్తే ప్రాణాలు కోల్పోక తప్పదు. ఇంట్లో ఎదురుచూస్తున్న కుటుంబం గురించి ఒక్కసారి ఆలోచించాలి" అని సజ్జనార్ హితవు పలికారు.

## విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మాదిగ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళావేదికలో సీఎంకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం కాబట్టే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు.

" మీ లక్ష్యాన్ని సాధించడానికి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి దిల్లీ దాకా పోరాడారు. ప్రజాజీవితంలోకి వచ్చినప్పటి నుంచి మీ సమస్యను చూస్తూనే ఉన్నాను. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. అన్ని సమస్యలకు వర్గీకరణ పరిష్కారం కాకపోవచ్చు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునేవారిని మీరే నిలువరించాలి. బాధ్యతతో వ్యవహరిస్తే మీ జాతికి న్యాయం జరుగుతుంది.

ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండొద్దు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. మీరు పన్నులు సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుంది. పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. చదువు ఒక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి. విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రభుత్వ ప్రణాళికలను అమలు చేసేది మీరే. భవిష్యత్‌లో మీ హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం. గత ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు, చేప పిల్లలు ఇచ్చింది. కానీ, చెప్పులు కుట్టే ఈ జాతి ప్రజలు డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



రాయదుర్గం గ్రామీణం: అనంతపురం జిల్లా రాయదుర్గంలోని ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజీ నిర్మాణానికి రూ.4 కోట్లు, కణేకల్లు సబ్ మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.2.50 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు.. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడ్ని కోరారు. మిర్చి, శనగలు, చింతపండు, కందులు తదితర వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి.. నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ప్రభుత్వ మార్కెట్ యార్డు ఛైర్మన్ యు. హనుమంతరెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఈ యుద్ధం ముగిసేదెలా?

మొదటిపేజీ తరువాయి

మరోవైపు హర్మూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్మూజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

## యుద్ధం మొదలైనప్పటినుంచి.. 200 మంది చిన్నారులు మృతి

మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఇప్పటికే చిన్నారులపై ఆందోళనకర ప్రభావాన్ని చూపిందని పేర్కొంది. ఇదిలాఉండగా.. అమెరికా- ఇజ్రాయెల్ తొలిరోజు ఆపరేషన్‌లో ఇరాన్‌లోని మినాబ్‌లో ఉన్న ఓ బాలికల పాఠశాలపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 160 మందికి పైగా విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తెలిపింది. ఈ దాడిపై తాజాగా యూఎస్ దళాలు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు యూఎస్ అధికారులు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

## ఏపీలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ప్రోత్సహిస్తాం:

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల వివరాలు, ఈఎంసీలో పరిశ్రమలకు ఇప్పటికే కేటాయించిన భూ విస్తీర్ణం, ఖాళీగా ఉన్న భూ విస్తీర్ణంపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో మూడు ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు. ఏపీలో డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉంది కాబట్టే... ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని, ఎలక్ట్రానిక్ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాలని కేంద్రం కూడా ప్రోత్సహిస్తోందన్నారు. ఇందులో భాగంగా విశాఖలో ఏసిప్ (ూూూ)అనే సంస్థకు భూములు కేటాయించినట్లు చెప్పారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని, చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే.. యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.

## మండలిలో ప్రతిపక్ష నేత బొత్సకు అస్వస్థత

మొదటిపేజీ తరువాయి

అమరావతి: శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. సభలో ప్రసంగిస్తూ ఇబ్బందిపడటంతో అక్కడి అధికారులు అత్యవసరంగా అసెంబ్లీకి వైద్యులను పిలిపించారు. పరీక్షించిన వైద్యులు.. బీపీలో హెచ్చుతగ్గుల వల్లే అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. వైద్యుల సూచన మేరకు బొత్స ఇంటికి బయల్దేరారు. సభలో ప్రసంగించేటప్పుడు పరిస్థితిని గమనించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయన్ను విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించే అవకాశం ఉంది.

## రోజుకో గంట వెచ్చిస్తే.. ఆరోగ్యం మీ వెంటే: మంత్రి జూపల్లి



మొదటిపేజీ తరువాయి

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లకు 99 రోజుల పాటు కొనసాగే 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమ అమలుపై దిశానిర్దేశం చేశారు. సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వారం రోజుల్లో ఆయా సమస్యలపై సమగ్ర నివేదిక రూపొందించి అందజేయాలని ఆదేశించారు. సమీక్షలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌తో పాటు ఆదిలాబాద్, బోథ్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, వెడ్మ బొజ్జు పటేల్, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ కల్పించాలి.



**జహీరాబాద్,భారతీయ వెలుగు ప్రతినిధి మార్చ్ 6:**
జహీరాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులు బహిష్కరించడం జరిగిందని అధ్యక్షుడు తెలిపారు.మెదక్ జిల్లా పాపన్నపేటలో జరిగిన దుష్ప్రవర్తన మరియు దురుసు ప్రవర్తన మెదక్ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది సతీష్ కుమార్ 4/3/2026న ఫిర్యాదు ఇవ్వడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళినప్పుడు, ఎస్ఐ తాను ఒక న్యాయవాది అని పూర్తిగా తెలిసి కూడా న్యాయవాదితో గొడవ పడ్డాడు. పోలీసుల చట్టవిరుద్ధ చర్యను కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండిస్తున్నారు, కాబట్టి మా అసోసియేషన్ సభ్యులు సతీష్ కుమార్ న్యాయవాది ఈ చట్టవిరుద్ధ చర్యను నిరసిస్తూ, 6/3/2026న కోర్టు పనికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నామని, మా ఐక్యత మరియు సంఘీభావాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి.జహీరాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులందరితో కలిసి న్యాయవాదిపై పోలీసులు చేసిన చట్టవిరుద్ధమైన చర్యను తీవ్రంగా ఖండించారు జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి గోపాల్ ఉపాధ్యక్షుడు మాణిక్ పటేల్. అశోక్ పటేల్. డి ఇస్మాలప్ప. సంతోష్ చంద్రశేఖర్ పటేల్. సాగర్. రామకృష్ణ జోషి. విజయ్ కుమార్. రామ్ రెడ్డి. పి శంకర్. దామోదర్ రెడ్డి జగదీష్. వెంకట్ ప్రిన్స్. సాల్మన్. అంజయ్య. సంగప్ప పటేల్. జుబేర్ ఇస్మాయిల్. సయ్యద్ అహ్మద్. సమీ. రుద్రయ్య స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ




**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి)**
రైజింగ్ హాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గండ్రేడు మండలం బసివి రెడ్డి పేటకు చెందిన ఒంటరి మహిళ, ఇద్దరు పిల్లలకు కలిపి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. శుక్రవారం అనపర్తి ఆత్మ కమిటీ చైర్మన్ వెలుగుబంటి సత్తిబాబు మనుమడు వెంకట శ్రీరామ్ కుమార్ తులసి దంపతుల కుమారుడు పెట్ట దేవాన్ష్ సాయి గోపాల్(జి దొంతమూరు) జన్మదినోత్సవ పురస్కరించుకుని ఒంటరి మహిళకు సహాయం చేయడంతో పాటు అనపర్తి శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వివిధ ఆహార పదార్థాలు,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి ఆదిరెడ్డి ఉన్నారు.

# 17వ వార్డులో బాధిత కుటుంబానికి ఆహార సహాయం అందజేత

**భారతీయ వెలుగు,స్టేషన్ ఘనపూర్, మార్చి 6:**
స్టేషన్ ఘణపూర్ మున్సిపాల్టీ లోని 17వ వార్డులో నీల మహేందర్ (కన్నీ) 35 ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్టేషన్ ఘణపూర్ మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ పొన్నం స్వరూప-రాజయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ బియ్యం(ఆహార సహాయం) అందజేసి మానవత్వం చాటుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ యంపిటిసి గోనెల ఉపేందర్ నాయకులు పొన్నం నాగరాజు, నీల పరశురాములు, మునిగేల రాజు, శగా రాజు, మునిగల రమేష్, పండుగ అశోక్, మునిగేల మధు, ఊరిడి శ్రీను,వేముల రాము, పిట్టల హరీష్, పిట్టల చంద్రయ్య, పొన్నం రమేష్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గో సంరక్షణ చట్టాలను అమలు చేయాలి



**భారతీయ వెలుగు,హైదరాబాద్,మార్చి 06:**
గో రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం కఠిన చట్టాలను తెచ్చినప్పటికీ, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసినప్పుడే ఆ చట్టాలకు అర్థం ఉంటుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ ప్రాంగణంలోని గోశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ఆధ్వర్యంలో శుక్రవారం గోవులకు ఉచితంగా ఖనిజ మిశ్రమాన్ని, దాణాను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాచిగూడ లోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంమలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న మేత ఖర్చులు, మేత భూమల కొరత వల్ల రైతులు ఉత్పాదకత లేని పశువులను పోషించలేక ఇబ్బందులు పడుతునాని పేర్కొన్నారు. కేవలం భావోద్వేగాలతో కాకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో గో సంరక్షణ జరగాలని ఆయన సూచించారు. ప్రతి జిల్లాలో యానిమల్ వెల్ఫేర్ ఆఫీసర్లను నియమించాలని అన్నారు. దేశవాళీ ఆవు జాతులను రక్షించుకోవాలని అన్నారు. గోమయం, గోమూత్రం ద్వారా సేంద్రియ ఎరువులు, బయోగ్యాస్ తయారీని ప్రోత్సహించి రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. లయన్స్ ఇంటర్నేషనల్ యానిమల్ వెల్ఫేర్ విభాగం చైర్మన్ ప్రేమ్చంద్ మునోత్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ అధ్యక్షుడు ప్రదీప్ అగర్వాల్, అనురాధ బన్సల్, భక్తరామ్, గోశాల మేనేజర్ ఆర్య సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# బర్దీపూర్ ఆశ్రమంలో వైభవంగా దత్తగిరి మహారాజ్ ఆరాధన మహోత్సవాలు

» **ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు**
» **సిద్ధం.ఉజ్వల్ రెడ్డి**

**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి మార్చి 05:**
ఝరాసంగం మండలంలోని సుప్రసిద్ధ బర్దీపూర్ ఆశ్రమం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది.శ్రీ దత్తగిరి మహారాజ్ వార్షిక అమర తిథిని పురస్కరించుకుని గురువారం ఆశ్రమ ప్రాంగణంలో మహా మృత్యుంజయ మంత్ర శత సహస్ర జపయజ్ఞం, దత్తహోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా. సిద్ధం ఉజ్వల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా





వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.బర్దీపూర్ ఆశ్రమ అప్ప వారిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ దత్తగిరి మహారాజ్ వంటి మహనీయుల ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని,లోక కళ్యాణం కోసం నిర్వహించిన ఈ జపయజ్ఞం అందరికీ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటునన్నారు. ఈ కార్యక్రమంలో పాటు సిడిసి చైర్మన్ ముబీన్,జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి,నర్సింహారెడ్డి,అశ్విన్ పాటిల్,జగదీశ్వర్ రెడ్డి,మల్లికార్జున్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# తెలంగాణ కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా

» **దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లను మారుస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు**
» **తెలంగాణ గవర్నర్‌గా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నియామకం**
» **ప్రస్తుత తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ**
» **ఢిల్లీ మరియు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ల స్థానాల్లోనూ మార్పులు**

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లను బదిలీ చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 5న వెలువడిన తాజా ఉత్తర్వుల ప్రకారం.. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు.
ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ పదవిలో మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా



ఉన్న శివ ప్రతాప్ శుక్లాను తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమించారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా వ్యవహరించిన జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ చేశారు.
ఇతర రాష్ట్రాల గవర్నర్లు, ఎల్జీల బదిలీల వివరాలు ఇలా ఉన్నాయి:

**ఢిల్లీ:** లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న వినయ్ కుమార్ సక్సేనాను లడఖ్ ఎల్జీగా పంపగా, ఆయన స్థానంలో **ఢిల్లీ** కొత్త ఎల్జీగా తరంజిత్ సింగ్ సంధును నియమించారు.
**తమిళనాడు:** కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడు గవర్నర్‌గా బదిలీ చేశారు.
**పశ్చిమ బెంగాల్:** తమిళనాడు గవర్నర్‌గా ఉన్న ఆర్.ఎన్. రవిని పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమించారు.
**హిమాచల్ ప్రదేశ్:** లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న కవిందర్ గుప్తాను హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు.
**బీహార్:** లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్‌ను బీహార్ గవర్నర్‌గా నియమించారు.
**నాగాలాండ్:** నంద్ కిశోర్ యాదవ్‌ను నాగాలాండ్ గవర్నర్‌గా నియమించారు.
రాష్ట్రపతి ఆమోదంతో ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వచ్చాయి. పరిపాలనా సౌలభ్యం, వ్యూహాత్మక కారణాల దృష్ట్యా ఈ మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన గవర్నర్లు త్వరలోనే ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

# ఇందోల్ గ్రామంలో భూ వివాదం తీవ్రరూపం...

## యువకుడు ఆత్మహత్యాయత్నం సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం డిమాండ్

**భారతీయ వెలుగు / బంట్వారం ప్రతినిధి : మార్చ్ 06**
కోటపల్లి మండలం పరిధిలోని ఇందోల్ గ్రామంలో భూ వివాదం నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామానికి చెందిన సర్పంచ్ కడిచెర్ల చంద్రకళ కుమారుడు కడిచెర్ల అనంత్ రెడ్డి మరియు కావలి లక్ష్మయ్య కుటుంబం మధ్య గత కొంతకాలంగా భూ తగాదాలు కొనసాగుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ వివాదం ఇటీవల మరింత తీవ్రరూపం దాల్చి గ్రామంలో ఉద్రిక్తతలకు దారితీసింది.గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కడిచెర్ల చంద్రకళ సర్పంచ్‌గా గెలుపొందిన తర్వాత, ఆమె కుమారుడు అనంత్ రెడ్డి తన తల్లి పదవిని ఆధారంగా చేసుకుని గ్రామంలో ప్రభావం చూపిస్తూ బాధిత కుటుంబంపై ఒత్తిడి తెస్తున్నాడని కావలి లక్ష్మయ్య కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కావలి లక్ష్మయ్య ఇంటి ముందు ఉన్న దారికి అడ్డంగా డ్వాక్రా భవనాన్ని నిర్మించేందుకు ప్రయత్నించారని వారు పేర్కొన్నారు. దీంతో ఆ కుటుంబానికి ఇంట్లోకి రావడం, బయటకు వెళ్లడం కూడా కష్టంగా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాకుండా గత కొంతకాలంగా తమపై బెదిరింపులు, ఒత్తిడులు



పెరిగాయని బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు. గ్రామంలో అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ పరిణామాల కారణంగా తీవ్ర మనోవేదనకు గురైన కావలి లక్ష్మయ్య కుమారుడు కావలి రాజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గ్రామంలో కలకలం రేపింది.సమాచారం ప్రకారం, కావలి రాజు తన ఒంటిపై పెట్రోలు పోసుకుని తగులబెట్టుకునేందుకు ప్రయత్నించగా, అక్కడే ఉన్న కొంతమంది గ్రామస్థులు వెంటనే స్పందించి అతడిని అడ్డుకొని కాపాడినట్లు తెలిసింది. ఈ సంఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాధిత కుటుంబం ప్రభుత్వం మరియు జిల్లా అధికారులను ఆశ్రయిస్తూ తమకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది. సర్పంచ్ పదవిని దుర్వినియోగం చేస్తూ గ్రామంలో భయభ్రాంతులు సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ సర్పంచ్ కడిచెర్ల చంద్రకళను వెంటనే సస్పెండ్ చేసి, ఆమె కుమారుడు కడిచెర్ల అనంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఇందోల్ గ్రామంలో జరిగిన ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. అధికార దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏజెన్సీలో డిగ్రీ కళాశాల రాబోతుంది.....?

» **విద్యార్థులకు తీపి కబురు....?**
» **జూన్ నుంచే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభం...!**

**భారతీయ వెలుగు హైదరాబాద్**
చదువుకోవాలనే తపన ఉన్నా, దూరం... భారం కావడంతో వెనకబడిపోతున్న ఏజెన్సీ బిడ్డలకు డిగ్రీ కళాశాల ఒక దిక్సూచి కాబోతోంది...! మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల దశాబ్దాల కల నెరవేరబోతోంది. మారుమూల కొత్తగూడ మండల కేంద్రంలో ఈ విద్యా సంవత్సరం నుండే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది. జూన్ నెలలో తరగతులు ప్రారంభించేలా అధికారులు కసరత్తు ముమ్మరం చేస్తున్నారని సమాచారం. అలా అయితే ఏజెన్సీ విద్యార్థుల




చదువుల కష్టాలకు తెరపడనుంది.
విశ్వసనీయ సమాచారం ప్రకారం, జూన్ నెలలో ప్రారంభం కానున్న కొత్త విద్యా సంవత్సరం నుండే ఈ కళాశాల అందుబాటులోకి రానుంది. దీనివల్ల ఇంటర్ పూర్తి చేసిన వందలాది మంది గిరిజన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. ప్రస్తుతం కొత్తగూడ, గంగారం మండలాల విద్యార్థులు డిగ్రీ చదవాలంటే 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహబూబాబాద్ లేదా నర్సంపేట పట్టణాలకు వెళ్లాల్సి వస్తోంది. సరైన సమయానికి బస్సు సౌకర్యం లేక, ఆర్థిక ఇబ్బందులతో చాలామంది చదువును మధ్యలోనే ఆపేస్తున్నారు. ఇకపై ఆ సమస్య ఉండబోదు. గిరిజన ప్రాంతాల్లో డ్రాపౌట్స్ సంఖ్యను తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం ఒక విద్యా విప్లవంగా ఉంటుందని స్థానికులు అభివర్ణిస్తున్నారు. ముఖ్యంగా గిరిజన,గిరిజనేతర యువతులకు ఇది వరంలా మారనుంది. పాలకులు,అధికారుల ఆశీస్సులు చల్లగా ఉంటే జూన్ నెలలో కాలేజీ గంట మోగనుండటంతో కొత్తగూడ మండలంలో పండుగ వాతావరణం నెలకొననుంది. అలా జరగాలని అందరం కోరుకుందాం......

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజనను టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం హైటెక్స్ లోని అమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 8న జరగనున్న భారీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెకు పూల బొకే ఇచ్చి



శాలువాతో సత్కరించారు. స్థానిక సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాల్సిందిగా కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హానిక నాయకులు సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, తూము వేణు, శేరి సతీష్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కృష్ణ రాజ్ పుత్, రంగమోహన్,మస్తాన్ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 07, 2026

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

» మాదారంలో భారీ అవగాహన సదస్సు

» జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:6,**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ 'పిల్లల భద్రత – డ్రగ్స్ కు అడ్డుకట్ట' పై పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదారం గ్రామంలో రోజు భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఈగల్ టీం గౌరవ డైరెక్టర్ సందీప్ శాండిల్య ముఖ్య అతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ శాండిల్య మాట్లాడుతూ, డ్రగ్స్ అనే మహమ్మారి పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత సరదాగా ప్రారంభమయ్యే చిన్న – చిన్న అలవాట్లు కాలక్రమేణ ప్రాణాంతకమైన వ్యసనాలుగా మారి, వ్యక్తిగత జీవితంతో పాటు సమాజాన్ని కూడా సర్వనాశనం చేస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా పసిపిల్లలను డ్రగ్స్ ఊబిలోకి దించడం అనేది క్షమించరాని నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ అలవాట్లను పెంపొందించు కోవాలని ఆయన సూచించారు.
అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా మాట్లాడుతూ, డ్రగ్స్ అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదని, ఇది ఒక 'ఆర్గనైజ్డ్ క్రైమ్' (వ్యవస్థీకృత నేరం) అని అభివర్ణించారు. మన రాష్ట్ర అభివృద్ధిని,దేశ భవిష్యత్తును దెబ్బతీయడానికి శత్రువుల చేతిలో డ్రగ్స్ ఒక మారణ ఆయుధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో డ్రగ్స్ సరఫరా లేదా వాడకం గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.అదేవిధంగా విద్యార్థుల భద్రతపై దృష్టి సారిస్తూ వారికి 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే తమకు ఎదురయ్యే అసౌకర్యాలను గుర్తించి, ధైర్యంగా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలే తప్ప పక్కదారి పట్టకూడదని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక ఆర్థిక నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం అదనపు ఎస్పీ కృష్ణ మూర్తి, జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, డీస్పీ శ్రీనివాస్,అబ్కారి అధికారులు, ఈగిల్ టీం సిబ్బంది, మాదారం గ్రామం సర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.
డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం 2కె రన్"
వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా
తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా, 5వ థీమ్ అయిన "పిల్లల భద్రత -- డ్రగ్స్ కు అడ్డుకట్ట" అంశంపై కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ స్థాయిలో 2కే రన్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఈగల్ టీం గౌరవ డైరెక్టర్ శ్రీ సందీప్ శ్యాండిల్య పర్యవేక్షణలో జరిగిన, ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. డ్రగ్స్ దుష్ప్రభావా లపై అవగాహన కల్పిస్తూ "సే నో టూ డ్రగ్స్ ", "డ్రగ్ ఫ్రీ తెలంగాణ" అనే నినాదాలతో యువత ముందుకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, వారిని మాదకద్రవ్యాల మహమ్మారి నుండి కాపాడు కోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, యువత తమ శక్తిని క్రీడలు, విద్య ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవా లని ఆమె పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీం విభాగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత భవిష్యత్తును కాపాడటమే పోలీస్ శాఖ, ఈగల్ టీమ్ ల ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. మహిళలు విద్య, ఉద్యోగం, క్రీడలు ఇతర రంగాల్లో రాణించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమం కేవలం కొడంగల్ కే పరిమితం కాకుండా, వికారాబాద్ జిల్లాలోని 20 పోలీస్ స్టేషన్ల పరిధిలోని 76 గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన ర్యాలీలు, సమావేశాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో డ్రగ్స్ పై చైతన్యం తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.
డ్రగ్స్ నియంత్రణలో పోలీస్ -- ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుం బిగించి "డ్రగ్స్ రహిత తెలంగాణ" లక్ష్యంగా కలిసి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం అదనపు ఎస్పీ కృష్ణ మూర్తి, జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీస్పీ శ్రీనివాస్, డీటీసీ డీస్పీ శ్రీనివాసులు, ఏఆర్ డీస్పీ వీరేష్, కొడంగల్ ఎంఆర్ఓ రాంబాబు, ఎంపీడీఓ ఉష అరి , ఎంఈఓ రాం రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ ప్రశాంత్, మునిసిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఈగిల్ టీం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాలు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలు చేయాలి

» ఓయూ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడి డాక్టర్ ఎం.ప్రసాద్





**భారతీయ వెలుగు, హైదరాబాద్,ఫిబ్రవరి 06:**
వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను పెంచుతాయని ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడీ డాక్టర్ ఎం.ప్రసాద్ అన్నారు. జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో 'న్యూరోనోవా సైన్స్ ఫెస్ట్' ను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన ప్రాజెక్టులను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిశోధనలపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులు పరిశోధనా రంగంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. యువత తమ బాధ్యతలను గుర్తించి సరైన మార్గంలో పయనించాలని కోరారు. కొత్త పరిశోధనలు చేస్తూ విద్యార్థులు శాస్త్రవేత్తల స్థాయికి ఎదగాలని అన్నారు. మానవ వికాసానికి కొత్తక్రొకొ ఆవిష్కరణలు జరపవలసి ఉంటుందని అన్నారు. విద్యార్థి దశలో పరిశోధన తత్వాన్ని విజ్ఞాన ప్రదర్శనల ద్వారా చేకూరుతుందని అతను చెప్పారు. ప్రతి విద్యార్థి విజ్ఞాన ప్రదర్శన పోటీలో పాల్గొని తన విజ్ఞతను ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ర్యాంప్ వాక్ ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో జాగృతి విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి, కార్యదర్శి ఎ. శశికిరణ్ రెడ్డి, ఎన్. నీతారెడ్డి, సంతోష్ రెడ్డి, మధుసూధన్, ఓఏ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నీలిమా హైట్స్ అపార్ట్మెంట్స్ లో మహిళా దినోత్సవం

» వేడుకలో పాల్గొన్న ఛైర్మన్ రాంబాబు

» క్రీడల్లో పాల్గొన్న మహిళలకి బహుమతులు ప్రధానం





**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి**
మియాపూర్ 240 డివిజన్, ప్రగతి నగర్ లోని నీలిమా హైట్స్ అపార్ట్మెంట్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రముఖ సామాజిక సేవకుడు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అపార్ట్మెంట్ మహిళలు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.మహిళల కోసం వినోదాత్మక ఆటలు నిర్వహించారు. అందులోమ్యూజికల్ ఛైర్స్, ప్రొటెక్ట్ యువర్ బెలూన్,ఫిల్ ద వాటర్ బాటిల్,తగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించి మహిళలను ఆనందపరిచారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. అలాగే మొదటి బహుమతి 5,000 రూపాయలు అలాగే రెండో బహుమతి 3,000 రూపాయల విలువచేసే గిఫ్ట్ ప్రకటించడం విశేషంఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.వారికి గౌరవం, ప్రోత్సాహం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, పిల్లలు, నివాసితులు మరియు ఏ. ఆర్. పి. టీం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిహెచ్ఎంసి అధికారులతో కలసి పరిశీలిస్తున్న మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్




**భారతీయ వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**
మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో నూతనంగాజిహెచ్ఎంసి అధికారులతో కలసి పరిశీలిస్తున్న మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చేపట్టిన సి సి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులు, జిహెచ్ఎంసి అధికారులతో కలసి పరిశీలిస్తున్న మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్
సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ కాలనీలో నూతనంగా చేపట్టిన సి,సి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులు, జిహెచ్ఎంసి అధికారులతో కలసి పరిశీలించడం జరిగినది అని, ప్రశాంత్ నగర్ కాలనీ ఆవృదికి కృషి చేస్తామని, కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, అధికారులకు కాంట్రాక్టర్ కు తెలియజేయడం జరిగినదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని తాజా మాజీ కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ ప్రశాంత్, వర్క్ ఇన్స్పెక్టర్లు జగదీష్,అన్వర్, కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, కాలనీ వాసులు రవి,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే "నల్లమిల్లి" శంకుస్థాపన



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/బిక్కవోలు):**
ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే కూటమి అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బిక్కవోలు మండలం కొమరిపాలెం లో రూ.75 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు, డ్రైయిన్, కల్వర్ట్ కు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుల తల్లి ఇంద్రార్జిత

» షాద్ నగర్ కు కీర్తి.. పట్టుదలలో స్ఫూర్తి..

» షాద్ నగర్ వాసి ఇంద్రార్జితకు యూపీఎస్సీలో 627 ర్యాంక్..

» పట్టువదలని విక్రమార్కుడి వారసురాలిలా చదువుల తల్లి

» గతంలో 735 రికార్డు బద్దలు..

» అక్షరానికి ప్రాణం పోస్తున్న షాద్ నగర్ యువతి



**భారతీయ వెలుగు షాద్ నగర్ ప్రతినిధి**
కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. పాత మాట.. కృషి ఉంటే విద్యార్థులు అపర మేధావులు కూడా అవుతారు.. అలాంటి మేధావిగా, పట్టువదలని విక్రమార్కుడి వారసురాలిలా తన సత్తా చాటి యూపీఎస్సీలో ఒకసారి సాధించిన రికార్డు ర్యాంకును దాటి మళ్లీ అదే పరీక్షల్లో కొత్త రికార్డు నెలకొల్పింది షాద్ నగర్ పట్టణానికి చెందిన మంజుశ్రీ రఘు కూతురు ఇంద్రార్జిత. సివిల్స్ ఫలితాలు విడుదలలో సత్తా చాటిన తెలుగు విద్యార్థులలో రంగారెడ్డి జిల్లా మన షాద్ నగర్ అమ్మాయి కూడా ఉండడం గర్వకారణం. పట్టణానికి చెందిన రాఘవేందర్ రావు అలియాస్ మంజుశ్రీ రఘు, మమత దంపతుల కూతురు గతంలోని సివిల్స్ రాసి 735 ర్యాంకుతో ఘనతను సాధించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు పలువురి సన్మానాలు కూడా అందుకుంది. అయితే సాధించిన ర్యాంకుతో సంతృప్తి చెందని ఈ యువతి మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఇప్పుడు ప్రస్తుతం 627 ర్యాంకును సాధించి ఒక్కసారిగా అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. గత ఏడాది 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఇందులో అర్హత సాధించిన వారికి గత ఆగస్టు సెప్టెంబర్ నెలలో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో కూడా అర్హత సాధించిన వారికి ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ వడపోతలో ర్యాంకు సాధించిన ఒక 1, 087 మంది అభ్యర్థుల్లో ఈ అమ్మాయి 627 వ స్థానంలో ఉండడం విశేషం. ఈ ఘనతను ఒక్కసారి సాధించడమే గొప్ప విషయం. అలాంటిది రెండు సార్లు సాధించి షాద్ నగర్ ఆణిముత్యం అనిపించుకుంది ఇంద్రార్జిత. శభాష్ ఇంద్రార్జిత ఆల్ ది బెస్ట్..

# ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించండి

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:6,**
రంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ లు వినయ్ కుమార్ రెడ్డి, సృజన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను




పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి



ఐటీ, పరిశ్రమల వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ అందని వారిని గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకుప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటి కప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. అనంతగిరి ఈకో పార్క్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాల కు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జిల్లాలోని 106 గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన భోజనాన్ని అందించే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి లతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవానికి ఆహ్వానించిన కాంగ్రెస్ నేతలు

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన ను టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం హైటెక్స్ లోని అమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 8న జరగనున్న భారీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెకు పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. స్థానిక సమస్యలను ప్రస్తావించి పరిష్కరించాల్సిందిగా కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్యం శ్రీరంగం , గాలి బాలాజీ,తూము వేణు,శేరి సతీష్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి,కొప్పిశెట్టి దినేష్ కుమార్ ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , కృష్ణ రాజ్ పుత్, రంగమోహన్ ,మస్తాన్ రెడ్డి, వినోద్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ జుత్తుగ పై నందిక ప్రమీల ఫైర్

» ప్రజల్లోనే తేల్చుకుందాం రండి అంటూ ప్రమీల సవాల్

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి/పెదపూడి):**
నా కుటుంబం సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పించారని నాకంటూ విలువలు ఉన్నాయని తల్లి శవాన్ని పక్కన పెట్టుకుని రాజకీయాలు మాట్లాడే దుస్థితిలో లేనని వైయస్సార్సీపి జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు నందిక ప్రమీల ఫైర్ అయ్యారు. శుక్రవారం నందిక ప్రమీల మాట్లాడుతూ అనపర్తి ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఏవైనా మాట్లాడాలి అనుకుంటే ముందు విషయం తెలుసుకుని మాట్లాడాలని ప్రమీల హితవు పలికారు.విశాఖపట్నానికి వెళ్ళిన సమయంలోనే తన తల్లి మృతి చెందడం జరిగిందని అక్కడనుండి స్వగ్రామం గొల్లల



మామిడాడకు మృతదేహాన్ని తీసుకుని రావడం జరిగిందని ఆమె తెలిపారు. సూర్య కుమారికి ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారని ఇటువంటి వారిని చెప్పుతో కొట్టాలని తీవ్రంగా దుయ్యబట్టారు. అసత్య పచారం చేయడం ఒక మహిళగా సూర్య కుమారికి తగదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న మాకు శవ రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. శవ రాజకీయాలు తెలుగుదేశం పేటెంట్ హక్కు అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని చెప్పడం సిగ్గుచేటని సిగ్గుచేటని ప్రమీల విమర్శించారు. వాలంటీర్లకు నెలకు రూ.పదివేలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని ఉద్యోగాల నుంచి తొలగించిన ప్రభుత్వం మీదని అన్నారు. ఆడబిడ్డ నిధి ఏమైందని ఆ పథకం ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మామిడాడలో అనారోగ్యంలో బాధపడుతున్న బాబు విషయంపై స్థానిక నాయకుల వద్దకు వెళ్లిన ఎవరూ పట్టించుకోలేదని బాబు మృతి చెందాడని ఆవేదన వ్యక్తంచేశారు. మీరు శవ రాజకీయాల గురించి మాట్లాడటం దొంగే..దొంగ దొంగ అని అరిసినట్టు ఉందని ప్రమీల ఎద్దేవా చేశారు. వీడియోలు మానేసి ప్రజల ముందుకు వచ్చి పథకాలపై చర్చిద్దామని ప్రజల్లోనే తెలుసుకుందామని ఎప్పుడు వస్తారో చెప్పాలని సూర్య కుమారికి ప్రమీల సవాల్ విసిరారు.ఈ సమావేశంలో సర్పంచులు గుత్తుల పుష్పావతి (రాజుపాలెం),డోకుబుర్ర మీనాక్షి (పెద్దాడ) పెదపూడి మండలం వైఎస్ఆర్సిపి మహిళా విభాగ అధ్యక్షురాలు కడియాల భూలక్ష్మి తదితరులు ఉన్నారు.

## కర్ణాటక రాష్ట్రంలోని 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం




**భారతీయ వెలుగు బెంగళూరు ప్రతినిధి**
కర్ణాటక ప్రభుత్వం ఒక చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రంలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడటాన్ని పూర్తిగా నిషేధించినట్లు ప్రకటించింది.
కర్ణాటక సీఎం సిద్దరామయ్య శుక్రవారం శాసన సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వాడకం వల్ల పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై పడుతున్న ప్రతికూల ప్రభావాలను అరికట్టడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.
ఈ సందర్భంగా సిద్దరామయ్య మాట్లాడుతూ..'పిల్లలకు సోషల్ మీడియా ఒక వ్యసనంలా మారుతోంది. దీంతో మానసిక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒంటరిగా ఉండేందుకే ఆసక్తి చూపిస్తున్నారు, తల్లిదండ్రులతో సమయాన్ని గడప లేకపోతున్నారు. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం అని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలు ఇలాంటి చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే కర్ణాటక ప్రభుత్వం కూడా 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది' అని అన్నారు. సీఎం సిద్దరామయ్య కర్ణాటక అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది 17వసారి. రాష్ట్రంలో ఎక్కువ సార్లు బడ్జెట్ ను ప్రవేశపెట్టిన నేతగా ఆయన రికార్డు సొంతం చేసుకున్నారు....

## హైకోర్టు ఆదేశించిన స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వం

» తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం గౌరవ అధ్యక్షులు టిఎన్. వంశీకృష్ణ తిలక్

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 06:**
తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు పెన్షన్ ఐడి కార్డులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం గౌరవ అధ్యక్షులు టిఎన్. వంశీకృష్ణ తిలక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులకు వసతులు కల్పించాలని 8 వారాల లోపు అమలు చేయాలని హైకోర్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలిపారు. ఉద్యమకారులను అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తెలంగాణ




ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం రాష్ట్ర అధ్యక్షులు కర్రి సునీల్ కుమార్ మాట్లాడుతూ. మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడింది, జండా మోసింది.. డప్పు కొట్టింది.. ధర్నాలు చేసింది.. టిఆర్ఎస్ జండా పట్టి. ముందు ఉద్యమాలు నడిచింది దళితులేనన్నారు. దళితులంటే ఎస్సీలు, బీసీలు ఎస్టీలు, మైనార్టీలు అగ్రవర్ణ పేదలందరూ కూడా అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో దళిత సామాజిక వర్గం కిందకే వస్తారని అన్నారు. ఇలాంటి నిరుపేదలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని అన్నారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన కూడా.. పాలకులు తెలంగాణ ఉద్యమకారులపై.. కక్షపూరితంగా ఉన్నారని.. ఇకనైనా ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమకారుల దళిత ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరాటాల రామన్న మాట్లాడుతూ.. మేము తెలంగాణ రాష్ట్రంలో.. అన్ని పార్టీలలో ఉన్న ఉద్యమకారులను కలుపుకొని. తెలంగాణ ఉద్యమకారుల హక్కులు నెరవేర్చటందుకు. పార్టీలకతీతంగా కుల మతాలకతీతంగా ఉద్యమం చేస్తున్నామని, తెలంగాణ ఉద్యమకారులను టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఇలాంటి మిగతా పార్టీలు కూడా.. ఉద్యమకారులను గౌరవించడం లేదని అన్నారు. కార్యక్రమంలో పెద్దలు బాలయ్య, డాక్టర్ మహిపాల్, ఉద్యమకారుడు మహేష్ రెడ్డి, మాస్టర్ విక్రమ్, కేబి శ్రీధర్. భాస్కర్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డి కి అభినందనల వెల్లువ...

– శుభాకాంక్షలు తెలిపిన సత్యం శ్రీరంగం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగా మాట్లాడుతూ ప్రతి క్షణం కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న విధేయుడికి



అధిష్టానం పట్టం కట్టడం అభినందనీయం అన్నారు. పార్టీ అధిష్టానం రాజ్యసభకు అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారధిగా ఉండి, ప్రతి కార్యకర్త సమస్యలను తెలుసుకుంటు సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని బలోపేతం చేస్తూ వచ్చారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రముఖ పాత్ర పోషించి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసి సీఎం రేవంత్ రెడ్డికి వెన్నంటే ఉండి, అహర్నిశలు కష్టపడ్డా సరైన వ్యక్తికి గుర్తింపు వచ్చిందని హర్షం వ్యక్తం చేసారు. ప్రభుత్వ సలహాదారుగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నిక కావడం అభినందనీయం అన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నేత తూము వినయ్ కుమార్

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ మూసాపేట్ లోని వారి కార్యాలయం నందు శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర



బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, గంధం రాజు, వెంకటేష్ యాదవ్, అవినాష్, టింకు, శ్రీకాంత్, శేఖర్, అక్బర్, నయీమ్, జాకీర్, సచిన్, అనిల్ చారి, నందగోపాల్, డిల్లా రావు హాజరయ్యారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మన దేశంలో పండుగలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని కొనియాడారు, భారతదేశంలో అన్ని మతాలవారు ఏ పండుగ అయిన అందరూ కలిసిమెలిసి మెలిసి ప్రేమ ఆప్యాయతో జరుపుకుంటారని తెలియజేశారు.

## హైడ్రా కమిషనర్ తో కలిసి నల్లచెరువు పార్కు పనులను పరిశీలించిన బండి రమేష్...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఈ నెల 9న కూకట్పల్లి నల్లచెరువు పార్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లను శుక్రవారం ఉన్నతాధికారులు సమీక్షించారు .హైడ్రా కమిషనర్ రంగనాథ్



కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఇతర పోలీసు అధికారులు పార్టీ నాయకులు సమావేశ స్థలాన్ని ఏర్పాట్లను పరిశీలించారు.

## కొంపల్లి ఎస్ ఎన్ ఆర్ గార్డెన్స్ లో పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాధవరం కృష్ణారావు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేల్లి కిరణ్ కుమార్, లత గౌడ్ ల ప్రథమ పుత్రిక సంజన, రాకేష్ గౌడ్ ల వివాహానికి కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ఓల్డ్ బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం



నరసింహ యాదవ్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, గడ్డం నర్సింగరావు, మైపాల్ రెడ్డి, మహేందర్ యాదవ్, స్వరూప గౌడ్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...







**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందులు కొనసాగుతున్నాయి .కాంగ్రెస్ పార్టీ నాయకుడు తూము వినయ్ కుమార్ శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులకు మూసాపేట్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మన దేశంలో పండుగలు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. నాయకులు శేరి సతీష్ రెడ్డి , తూమువేణు,గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సునీల్ , నయీం,వాసు, బాలరాజు , శృంజిత్ , పాల్గొన రావు, రమాదేవి ,సుజాత, వాణి, స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 07, 2026

# వ్యవసాయం - గ్రామీణ అభివృద్ధి అంశంపై ప్రధానమంత్రి పోస్ట్ బడ్జెట్ వెబినార్ ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం

» జమ్మికుంట రైతు వేదికలో రైతులకు అవగాహన

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:మార్చి 06**

వ్యవసాయం గ్రామీణ అభివృద్ధి రంగాల పురోగతిని లక్ష్యంగా చేసుకొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు, విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రధానమంత్రి నిర్వహించిన పోస్ట్ బడ్జెట్ వెబినార్ ప్రసంగాన్ని జమ్మికుంట రైతు వేదిక నుండి రైతులకు ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి సంబంధించిన ముఖ్య అంశాలను రైతులకు వివరించి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలు, కొత్త పంటల ప్రోత్సాహం, డిజిటల్ సదుపాయాల వినియోగం, మరియు భవిష్యత్ వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై నిపుణులు వివరించారు.





కార్యక్రమంలో భాగంగా ఐదు ప్రధాన అంశాలపై ప్రత్యేక వెబినార్ సెషన్లు నిర్వహించారు. ఈ సెషన్లలో కేంద్ర స్థాయి నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు శిక్షణ మార్గదర్శనం అందించారు.

సెషన్ -- 1 : వ్యవసాయానికి డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు

ఈ సెషన్‌లో డిజిటల్ సాంకేతికతను వ్యవసాయంలో ఎలా వినియోగించుకోవాలో రైతులకు వివరించారు. రైతులు ఆన్‌లైన్ ద్వారా పంటల వివరాలు నమోదు చేయడం, మార్కెట్ ధరలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాల కోసం డిజిటల్ విధానంలో దరఖాస్తు చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ వ్యవసాయం ద్వారా రైతులు మరింత ప్రయోజనం పొందగలరని నిపుణులు తెలిపారు.

సెషన్ -- 2 : కొబ్బరి పంట సాగు ప్రోత్సాహక పథకం

ఈ సెషన్‌లో కొబ్బరి సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వివరించారు. కొబ్బరి సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని, పంట సంరక్షణ, సాగు విధానాలు మార్కెటింగ్ అంశాలపై కూడా సూచనలు ఇచ్చారు.

సెషన్ -- 3 : జాతీయ జీడిపప్పు మరియు కోకా పంట అభివృద్ధి కార్యక్రమం

జీడిపప్పు కోకా పంటల సాగు ద్వారా రైతులకు మంచి ఆదాయం పొందే అవకాశాలపై నిపుణులు వివరించారు. ఈ పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, శిక్షణా కార్యక్రమాలు, మార్కెట్ అవకాశాలు గురించి కూడా రైతులకు తెలియజేశారు.

సెషన్ -- 4 : భారతదేశంలో బాదం, వాల్‌నట్, పైన్ గింజల అభివృద్ధికి భవిష్యత్ వ్యూహాలు

ఈ సెషన్‌లో ఈ పంటల సాగుకు అనువైన ప్రాంతాలు, వాతావరణ పరిస్థితులు, సాగు పద్ధతులు మరియు భవిష్యత్తులో వీటి మార్కెట్ అవకాశాలపై రైతులకు వివరించారు. కొత్త పంటల సాగు ద్వారా రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు.

సెషన్ -- 5 : వ్యవసాయ అటవీ పెంపకం ద్వారా గంధపు చెక్క (ఎర్ర చందనం) అగర్వుడ్ ప్రోత్సాహం

వ్యవసాయ అటవీ పెంపకం రైతులకు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని నిపుణులు వివరించారు. ముఖ్యంగా గంధపు చెక్క, ఎర్ర చందనం, అగర్వుడ్ వంటి విలువైన చెట్ల పెంపకం ద్వారా రైతులు భవిష్యత్తులో మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమానికి హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సునీత, మండల వ్యవసాయాధికారులు భూమిరెడ్డి, ఖాదర్ హుస్సేన్, గణేష్, సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా రైతులు పలు కొత్త పంటల సాగు అవకాశాలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందారు.

ఈ సందర్భంగా అధికారులు రైతులకు పంటల విభిన్నీకరణ, ఆధునిక సాంకేతికత వినియోగం మరియు మార్కెట్ అవకాశాలపై పలు సూచనలు అందించారు. రైతులు కూడా నిపుణులను ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం రైతులకు ఉపయోగకరంగా జరిగిందని పాల్గొన్న రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# జమ్మికుంట పట్టణంలో రైతులకు అవగాహన సదస్సు లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 6**

తెలంగాణ ప్రభుత్వము వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) హుజూరాబాద్ డివిజన్ స్థాయిలో “వ్యవసాయం ఢ గ్రామీణాభివృద్ధి” అనే అంశంపై బడ్జెట్ అనంతర వెబినార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేయబడగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాన మంత్రి సందేశాన్ని రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు కలిసి వీక్షించారు.

బడ్జెట్ అనంతరం దేశవ్యాప్తంగా వ్యవసాయం గ్రామీణాభివృద్ధి రంగాలకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ విధానాలు, పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ వెబినార్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రైతుల ఆదాయాన్ని పెంచే పద్ధతులు, పంటల ఉత్పత్తి పెంపు, అనుబంధ రంగాల అభివృద్ధి, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య రంగాలకు అందుతున్న కేంద్ర పథకాల గురించి వివరంగా తెలియజేశారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాన మంత్రి దేశవ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు, రైతులకు లభించే సబ్సిడీలు, రైతు ఉత్పత్తి సంఘాలు (ఎఫ్ పి ఓ ), పంట బీమా పథకాలు, వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై రైతులకు ఉపయోగపడే విధంగా



సందేశం అందించారు. రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన సందేశంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని తెలిపారు. రైతులు ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ కొత్త వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. రైతులు శాస్త్రీయ విధానాలను పాటించడం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవడంతో పాటు ఆదాయాన్ని కూడా పెంచుకోవచ్చని ఆయన అన్నారు. గ్రామీణాభివృద్ధి కోసం వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. రైతు వేదికలు



రైతులకు ఒక మంచి వేదికగా మారాయని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎగిత సుజాత అశోక్, మైస శిరీష రవి, చింతల శ్రీనివాస్, అజయ్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు ఏవో, ఏఈవో లు, రైతులు మరియు వ్యవసాయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, పంటల సంరక్షణ పద్ధతులు, పంటల మార్పిడి విధానం వంటి అంశాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులను తెలుసుకుని వాటిని తమ వ్యవసాయంలో అమలు చేయడం ద్వారా పంట దిగుబడులను పెంచుకోవచ్చని, గ్రామీణాభివృద్ధి దిశగా ముందుకు సాగవచ్చని నిర్వాహకులు తెలిపారు. రైతుల అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమని, వ్యవసాయ రంగం బలోపేతం కావడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# సెక్యూరిటీ గార్డు ఆకస్మిక మృతి

– సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న శాత్రాజుపల్లెకు చెందిన ఎలవేని ప్రశాంత్ (32) శుక్రవారం ఉదయం ఆకస్మికంగా మరణించారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, రేగుల రాజేశం, నల్ల సతీష్ రెడ్డి, వనపర్తి సురేష్, స్తంబంపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు రూ.2 లక్షల విరాళం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు హైదరాబాద్ కోకాపేట్‌కు చెందిన బొమ్మ వేణి రాజేశ్వరరెడ్డి--సౌజన్య దంపతులు రూ.2 లక్షల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. అన్నప్రసాదానికి రూ.1,82,000, శాశ్వత అభిషేకానికి రూ.18,000 సమర్పించారు. ఈ మొత్తాన్ని ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాత కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, అర్చకుల చేత ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డ్ అసిస్టెంట్ సమీరా ఉన్నారు.

# శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరిస్తా

-- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట:మార్చి 6**

ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి -- మల్లన్నపల్లి గ్రామాల మధ్య అద్భుతంగా వెలసిన స్వయంభు శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు తెలిపారు. ఆలయం అభివృద్ధి కోసం అవసరమైన చర్యలను తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలకు సూచించారు.

ఈ సందర్భంగా ప్రణవ్ బాబు ప్రత్యేకంగా శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించారు. స్వామివారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు మరియు దేవాలయానికి వెళ్లే మార్గాన్ని స్వయంగా పరిశీలించి అక్కడి పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామస్థులతో మాట్లాడి భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ స్వయంభుగా వెలసిన గట్టు మల్లికార్జున స్వామి దేవాలయం ఎంతో పురాతన చరిత్ర కలిగిన పవిత్ర స్థలం అని అన్నారు. ప్రతి సంవత్సరం పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు. అయినప్పటికీ దేవాలయానికి సరైన అభివృద్ధి లేకపోవడం



బాధాకరమని అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన దేవాలయం ఇంకా అభివృద్ధికి నోచుకోకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు.

దేవాలయానికి వెళ్లే మార్గం సరైన విధంగా లేకపోవడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ముఖ్యంగా వర్షాకాలంలో దారి పూర్తిగా బురదగా మారి భక్తులు వెళ్లడానికి కష్టంగా మారుతుందని గ్రామస్థులు తమకు వివరించారని తెలిపారు. అందువల్ల మొదటగా దేవాలయానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మల్లన్నపల్లి సర్పంచ్ పసునూటి శ్రీనివాస్‌ను సూచించారు.

అలాగే దేవాలయ పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం ద్వారా ఆలయాన్ని రక్షించడంతో పాటు భక్తులకు భద్రత కల్పించవచ్చని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులు విశ్రాంతి తీసుకునే విధంగా సిమెంట్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

భక్తులకు అత్యంత అవసరమైన తాగునీటి సదుపాయం కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. దేవాలయానికి



వచ్చే ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలంటే మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

దేవాలయ అభివృద్ధి కోసం అవసరమైతే దాతలను సంప్రదించి వారి సహాయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. భక్తుల సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రాంతానికి ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తన వంతుగా కూడా దేవాలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని ప్రణవ్ బాబు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు కూడా దేవాలయ అభివృద్ధిపై తమ అభిప్రాయాలను ప్రణవ్ బాబుకు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ప్రణవ్ బాబు సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ చైర్ పర్సన్ దంపతులు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ పట్టణం 9వ వార్డు సుబ్రహ్మణ్యం నగర్‌కు చెందిన రుద్ర లావణ్య--ప్రసాద్ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో శుక్రవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



రంజాన్ మాసం సందర్భంగా వేములవాడ పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం సమానత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మైనార్టీ నాయకులు షబ్బీర్, రజాక్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 07, 2026

# రేపు హనుమకొండ మూకాంబిక జ్యోతిష్యాలయం లో ధన్వంతరి హోమం

» జాతక పరిశీలన చేసి కేరళ గవ్వల ప్రశ్న ద్వారా గ్రహ దోశ నివారణకు శాంతి, హోమములు చేయుదును)

» ప్రముఖ కేరళ జ్యోతిష్యుడు, బ్రహ్మశ్రీ డా॥ కె, విష్ణు నంబూద్రి తంత్రి



**హనుమకొండ /మార్చి 6**
రేపు(8 తేదీన) హన్మకొండ ఇ.నెం.2-5-316, కాళోజి కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట లో ధన్వంతరి హోమం కార్యక్రమం ఉంటుందని, అనంతరం గవ్వల ప్రశ్న ద్వారా జ్యోతిష్యం చూడబడనని ఓరుగల్లు ప్రజలు సద్వినియం చేసుకోవాలని ప్రముఖ కేరళ జ్యోతిష్యుడు, బ్రహ్మశ్రీ డా॥ కె, విష్ణు నంబూద్రి తంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ధన్వంతరి హోమం ఎందుకు చేయాలి? చేయడం వలన కలిగే ఫలితాలు హోమం జరుగు తేది. 08.03.2026 (ఆదివారం), ఉ॥5.00 గంటలకు స్థలం: ఇ.నెం.2-5-316, కాళోజి కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట, హన్మకొండ. 1) హిందూ విశ్వాసాల ప్రకారం, ధన్వంతరి దీర్ఘాయువు, ఆరోగ్యానికి దేవత, భగవంతుడు దేవతలకు వైద్యుడు, ఆయుర్వేద వేదమైన ఆయుర్వేదానికి దేవుడు, కాబట్టి రోగులు, వైదులు ఇద్దరూ భగవంతుడిని పూజిస్తారు. వ్యాధికి చికిత్సతోపాటు వైద్య దేవుడైన ధన్వంతరి దేవుడిని ప్రార్థించడం మరియు ధన్వంతరి హోమం చేయడం చాలా ప్రయోజకరంగా ఉంటుందని, మన ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో ప్రయోజకరంగా ఉంటుందన్నారు. ఇది ప్రధాన వ్యాధులు లేదా శారీరక మరియు మానసిక, అనారోగ్యాల నుండి కోలుకోవడంలో కూడా సహాయపడుతుంది. ధన్వంతరి హోమం చేయడం ద్వారా అన్ని రకాల వ్యాధులు నయమవుతాయని, ధీర్ఘాయుష్షు, ఆరోగ్యం లభిస్తాయన్నారు. ఆరోగ్య రుగ్మతలకు శక్తివంతమైన నివారణ, వ్యాధులు, ఇబ్బందులు, చింతలను అధిగమించడంలో సహాయపడుతుందని, ఈ హోమం శాంతి, శక్తి స్థాయిని మెరుగుస్తుంది. మన కర్మ దశలను కూడా తొలగిస్తుందన్నారు. 2) ధన్వంతరి హోమం ఔషధ మొక్కలను ఉపయోగించి నిర్వహిస్తారు. ఇది శరీరమంతా ఔషధ గుణాలను విడుదల చేస్తుంది. తద్వారా శారీరక రుగ్మతలను తగ్గిస్తుంది. ధన్వంతరి హోమం మన జాతక చక్రం నుండి మృత్యువు అనే దుష్టత్వాన్ని తొలగిస్తుంది. శ్రీ మహావిష్ణువు మోక్షమంత్రం అని కూడా పిలువబడే ధన్వంతరి మంత్రం. మరణ భయాన్ని తొలగిస్తుందని, వివిధ కారణాల వల్ల కలిగే అసహజ మరణాల నుండి మనలను రక్షిస్తుంది. ఈ హోమం చేసుకోవడం వలన మరణ భయాన్ని అధిగమించడంలో తోడ్పాడుతుంది. ఇది నవగ్రహాల దుష్ప్రభావాలను తగ్గిస్తుందన్నారు. 3 సంవత్సరాల జీవితాన్ని పొందేలా చేస్తుందన్నారు. ఈనెల 8న ఇ.నెం.2-5-316, కాళోజి కాకతీయ మహిళా కాలేజి దగ్గర, నక్కలగుట్ట, హన్మకొండ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రముఖ కేరళ జ్యోతిష్యుడు, బ్రహ్మశ్రీ డాక్టర్ కె, విష్ణు నంబూద్రి తంత్రి కోరారు. మరిన్ని వివరాలకు 7382633461/9676446572 సంప్రదించాలన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు

» బాధిత కుటుంబాలను పరామర్శించిన 16వ డివిజన్ బిజెపి నాయకులు



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 6**
గీసుకొండ మండలం 16 వ డివిజన్ పరిధి లోని ధర్మారం గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర కాన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక డివిజన్ బిజెపి నాయకులు, కార్యకర్తల తో కలసి 16వ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్ బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి ఆర్థిక సహాయం, బియ్యం బ్యాగులు మానవత్వం చాటుకున్నారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పించి రాబోయే రోజుల్లో అన్ని రకాలుగా వారికి అండ గా ఉంటామని అర్హులైన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు బిజెపి పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంకతాల శ్రీనివాస్ విజయ్ బిక్షపతి డి కర్ణాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశించిన స్పందించని కాంగ్రెస్ ప్రభుత్వం

» తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం గౌరవ అధ్యక్షులు టిఎన్. వంశీకృష్ణ తిలక్




**భారతీయ వెలుగు / హైదరాబాద్, మార్చి 6**
తెలంగాణ ఉద్యమ కారులకు ఇంటి స్థలాలు పెన్షన్ ఐడి కార్డులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాత్రం స్పందించకపోవడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం గౌరవ అధ్యక్షులు టిఎన్. వంశీకృష్ణ తిలక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులకు వసతులు కల్పించాలని 8 వారాల లోపు అమలు చేయాలని హైకోర్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలిపారు. ఉద్యమకారులను అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల దళిత పోరం రాష్ట్ర అధ్యక్షులు కర్రి సునీల్ కుమార్ మాట్లాడుతూ. మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడింది, జండా మోసింది.. డప్పు కొట్టింది.. ధర్నాలు చేసింది.. టిఆర్ఎస్ జండా పట్టి ముందు ఉద్యమాల్లో నడిచింది దళితులేనన్నారు. దళితులంటే ఎస్సీలు, బీసీలు ఎస్టీలు, మైనార్టీలు అగ్రవర్ణ పేదలందరూ కూడా అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో దళిత సామాజిక వర్గం కిందకే వస్తారని అన్నారు. ఇలాంటి నిరుపేదలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని అన్నారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచిన కూడా.. పాలకులు తెలంగాణ ఉద్యమకారులపై.. కక్షపూరితంగా ఉన్నారని.. ఇకనైనా ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమకారుల దళిత ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరాటాల రామన్న మాట్లాడుతూ.. మేము తెలంగాణ రాష్ట్రంలో.. అన్ని పార్టీలలో ఉన్న ఉద్యమకారులను కలుపుకొని. తెలంగాణ ఉద్యమకారుల హక్కులు నెరవేర్చటందుకు. పార్టీలకతీతంగా కుల మతాలకతీతంగా ఉద్యమం చేస్తున్నామని, తెలంగాణ ఉద్యమకారులను టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఇలాంటి మిగతా పార్టీలు కూడా.. ఉద్యమకారులను గౌరవించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు బాలయ్య, డాక్టర్ మహిపాల్, ఉద్యమకారుడు మహేష్ రెడ్డి, మాస్టర్ విక్రమ్, కేబి శ్రీధర్. భాస్కర్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు-తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఏసిపి ప్రశాంత్ రెడ్డి




**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 6**
కాజీపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పింగళి ప్రశాంత్ రెడ్డిని, పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేసి వారి చేత పిఆర్టియు తెలంగాణ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన పిఆర్టియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావులకార్ వెంకటేష్ (ఆర్కె) ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పి ఆర్ టి యు తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని, ప్రభుత్వం చేత శాంతియుత మార్గంలో ఉపాధ్యాయుల ఉద్యోగుల హక్కుల కోసం, సంఘ నిర్మాణం కోసం గాంధేయ మార్గంలో పోరాటం చేస్తుందని, ఈ సందర్భంగా పోలీసు శాఖ వారి సహకారంతో ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందించవలసిందిగా ఈ సందర్భంలో ఆర్కే వెంకట్ ఏసీపిని కోరారు.అందుకు ఏసిపి తప్పకుండా మా సహాయ సహకారాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించిన మొదటి ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి

- 30 ఏళ్లుగా నలుగుతున్న వర్గీకరణ సమస్యకు సీఎం పరిష్కారం
- చేసిన మేలును మర్చిపోని గొప్ప జాతి మాదిగ, మాదిగ ఉప కులాల జాతి
- విద్యను అందించడం కాదు అందరికీ నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచాలి



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 6**
సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సి వర్గీకరణకు చట్ట బద్దత కల్పించినదేశంలోనే మొట్ట మొదటి ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని శిల్పకళ వేదికలో ఎస్సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ఎంప్లాయిస్ కో- ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా వర్గీకరణకు చట్టబద్దత కల్పించిన సీఎం రేవంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. 30 ఏళ్ల పోరాటం తర్వాత సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సి వర్గీకరణకు చట్ట బద్దత కల్పించినదేశంలోనే మొట్ట మొదటి ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి అని, ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న సమస్యకు పరిష్కారం కనుగొనాలనే అందరిని ఒప్పించి వర్గీకరణకు చట్ట బద్దత తీసుకువచ్చారని అన్నారు. అయినప్పటికీ సీఎంని కొంత మంది విమర్శలు చేస్తున్నారని తెలిపారు. మాదిగ, మాదిగ ఉప కులాలను ఒక గొప్ప తనం ఉందని, సహాయం చేసినా, మేలు చేసిన మర్చిపోమని అన్నారు. సభ్యత సంస్కారం ఉన్నా జాతి మాదని అన్నారు. చెడు చేస్తే ఎదురు తిరుగుతామని, మంచి చేస్తే ఎత్తుకొని తిరుగుతామని తెలిపారు. ఏ ప్రభుత్వాలు, ఏ ముఖ్యమంత్రి మనకు మంచి చేస్తున్నారో ఆలోచన ఉండాలని, కొంత మంది వాళ్ళ స్వార్థం కోసం తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రిగా ఉన్నారని రాష్ట్రంలో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తూ వెనకబడిన తరగతుల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేద వర్గాల సంక్షేమనికి పెద్ద పీట వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పేద వర్గాలకు కావాల్సింది విద్యా, వైద్యం, సంక్షేమం అని ప్రభుత్వం వాటి పై దృష్టి పెడితే అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు, మీరు అందించిన వర్గీకరణను ఆసరాగా చేసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తే దళిత బిడ్డలు ఎవరికీ తీసిపోరని స్పష్టం చేశారు. మనం అందించే విద్యలో అసమానతలు ఉంటే సమాజంలో కూడా అంతరాలు ఏర్పడుతాయాని వెల్లడించారు. ఒకప్పుడు సామజిక, ఆర్థిక అసమానతలు ఉంటే ఇప్పుడు విద్యలో అసమానతలు ఏర్పడుతున్నాయని అన్నారు. దీనివల్ల మళ్ళీ మా జాతి వెనకబడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మా జాతి అందరితో సమానంగా ఎదగాలంటే నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని తెలిపారు. విద్య అందించడం కాదు నాణ్యమైన విద్యను అందరికీ అందుబాటులో ఉంచాలని కోరారు. తెలివి ఎవరి సొత్తు కాదని... అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తే ప్రతీ ఒక్కరూ మట్టిలో మాణిక్యంలా ఎదుగుతారని వెల్లడించారు. విద్య అంటే భవనాలు, ఉపాధ్యాయులు మాత్రమే కాదని విద్య అంటే విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రభుత్వం, ఉపాధ్యాయులే విద్యకు మూల స్తంభాలని తెలిపారు. దళిత సంక్షేమం, విద్యా రంగ అభివృద్ధికి మీ సంకల్పం తోడైతే తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని పేర్కొన్నారు.




# 17వ వార్డులో బాధిత కుటుంబానికి ఆహార సహాయం అందజేత



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 6**
స్టేషన్ ఘణపూర్ మున్సిపాల్టీ లోని 17వ వార్డులో నీల మహేందర్(కన్నీ)35 ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్టేషన్ ఘణపూర్ మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ పొన్నం స్వరూప-రాజయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ బియ్యం(ఆహార సహాయం) అందజేసి మానవత్వం చాటుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ యంపిటిసి గోనెల ఉపేందర్ నాయకులు పొన్నం నాగరాజు, నీల పరశురాములు, మునిగేల రాజు, శగా రాజు, మునిగల రమేష్, పండుగ అశోక్, మునిగేల మధు, ఊరిడి శ్రీను,వేముల రాము, పిట్టల హరీష్, పిట్టల చంద్రయ్య, పొన్నం రమేష్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గో సంరక్షణ చట్టాలను అమలు చేయాలి



**భారతీయ వెలుగు / హైదరాబాద్,మార్చి 06**
గో రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం కఠిన చట్టాలను తెచ్చినప్పటికీ, వాటిని క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసినప్పుడే ఆ చట్టాలకు అర్థం ఉంటుందని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. శుక్రవారం శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ ప్రాంగణంలోని గోశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ఆధ్వర్యంలో శుక్రవారం గోవులకు ఉచితంగా ఖనిజ మిశ్రమాన్ని, దాణాను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాచిగూడ లోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంమలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న మేత ఖర్చులు, మేత భూమల కొరత వల్ల రైతులు ఉత్పాదకత లేని పశు వులను పోషించలేక ఇబ్బందులు పడుతునాని పేర్కొన్నారు. కేవలం భావోద్వేగాలతో కాకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో గో సంరక్షణ జరగాలని ఆయన సూచించారు. ప్రతి జిల్లాలో యానిమల్ వెల్ఫేర్ ఆఫీసర్లను నియమించాలని అన్నారు. దేశవాళీ ఆవు జాతులను రక్షించుకోవాలని అన్నారు. గోమయం, గోమూత్రం ద్వారా సేంద్రియ ఎరువులు, బయోగ్యాస్ తయారీని ప్రోత్సహించి రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. లయన్స్ ఇంటర్నేషనల్ యానిమల్ వెల్ఫేర్ విభాగం చైర్మన్ ప్రేమ్చంద్ మునోత్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ అధ్యక్షుడు ప్రదీప్ అగర్వాల్, అనురాధ బన్సల్, భక్తరామ్, గోశాల మేనేజర్ ఆర్య సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్





**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 6**
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూము గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ గోదాంలలో జిల్లాకు సంబంధించి ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు(ఈవీఎంలు ), వివిప్యాట్లను భద్రపరిచారని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు నిఘా, పోలీసు భద్రతను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా పర్యవేక్షణకు సంబంధించిన రికార్డును కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాం ల వద్ద భద్రతను, సీసీ కెమెరాలు నిఘాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, కుసుమ శ్యాంసుందర్, నాగవెల్లి రజిని కాంత్, సయ్యద్ ఫైజుల్లా, ఎండి. నేహాల్, తదితరులతోపాటు ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచే అందివ్వాలి

» 99రోజులు ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలలో ఉండలానే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

» విద్యా, వైద్యం, సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును తెలుసుకునే అవకాశం

» సర్పంచ్ లతో పాటు ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరు ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

» స్వయం సహాయక సంఘాల మహిళలు, పాఠశాలలోని బాలికలకు ఆరోగ్య పరీక్షలతో హెల్త్ ప్రొఫైల్ చేసి హెల్త్ కార్డులు అందించాలి

» 100పడకల ఆసుపత్రి డిసెంబర్ నాటికి వైద్య సేవలు అందించే విధంగా కలెక్టర్ దృష్టి పెట్టాలి

» ఘనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ప్రారంబించాలి





**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 6**

పేద ప్రజలకు కావాల్సిన మెరుగైన వైద్య సేవలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారానే అందించే విధంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. 99 రోజులు ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల మధ్యలో ఉండలానే ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక అనే వినూత్న కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద ప్రజలు చిన్న చిన్న వైద్యానికే కార్పొరేట్ హాస్పిటల్స్ కు వెళ్లి లక్షలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వారికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మెగా మెడికల్ క్యాంప్ లో 6విభాగలకు సంబందించిన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని అన్నారు. గైనకాలజీ, పిడియాట్రిక్స్, జనరల్ మెడిసన్, ఆర్థోపెడిక్, ఐ స్పెషలిస్ట్, క్యాన్సర్ వంటి వాటికీ స్క్రినింగ్ టెస్టులు ఉచితంగా నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ 99రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మొదటి ప్రాధాన్యతగా స్వయం సహాయక సంఘాల మహిళలకు, గురుకుల పాఠశాలలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలోని బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి హెల్త్ కార్డులు అందించాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వీటిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసిందని 45.50 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం వేగంగా పూర్తి అవుతోందని అన్నారు. 100 పడకల ఆసుపత్రి డిసెంబర్ 2026 నాటికి ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో మరో 3( కంచనపల్లి, చిల్పూర్, పెద్ద పెండ్యాల) లోల కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు త్వరలోనే మంజూరు అవుతాయాని వెల్లడించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రజలదరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా విద్యా, వైద్యం, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులందరు ప్రత్యక్షంగా భాగస్వాములు కావాలని సూచించారు. అధికారులు ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరిని భాగస్వాములను చేయాలని తెలిపారు. జనగామ జిల్లా నూతన కలెక్టర్ గా వచ్చిన సందీప్ కుమార్ ఝా కి జిల్లా, నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే కడియం శ్రీహరి పలికారు. జనగామ జిల్లా కొత్తగా ఏర్పడిన జిల్లా అయినప్పటికీ సాగు నీరు, విద్యా, వైద్యం, ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మెదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. రానున్న రోజులల్లో సైతం జనగామ జిల్లా అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిపే విధంగా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. దానికి మా ప్రజా ప్రతినిధుల తరపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ వో, ఆర్డివో, ఇతర వైద్య శాఖ అధికారులు, సర్పంచులు, ఆశా వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 63వ డివిజన్ లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

» 63వ డివిజన్ మున్సిపల్ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులచే ప్రతిజ్ఞ చేయించిన కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 6**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా.. మార్చి 6 నుండి 15 వరకు జరిగే కార్యక్రమాన్ని శుక్రవారం 63వ డివిజన్ లో 63 డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు, మున్సిపల్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని కోరారు. డివిజన్ పరిధిలో పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగు పరచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు.

ప్రజలు కూడా తమ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నిషాని బిక్షపతి ఏసు నాదం విజయ్ చిన్న సానిటరీ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ మరియు డివిజన్ జవాన్లు సురేందర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ బెల్ట్ ప్రధానం

**భారతీయ వెలుగు / హైదరాబాద్, మార్చి 6**





కరాటేలో 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష మార్చి 6న శుక్రవారం బడిచౌడి లోని కేంబ్రిడ్జ్ హై స్కూల్లో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని సమురాయ్ ప్రొఫెషనల్ కరాటే వ్యవస్థాపకుడు, డైరెక్టర్, ఇండియా స్టైల్ చీఫ్ క్యోషి సిద్ధార్థ్ షా మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఈ పరీక్షను కిక్కర్స్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫెడరేషన్ గ్రాండ్ మాస్టర్ చీఫ్ ఎగ్జామినర్ మాస్టర్ బి. నాగరాజ్ పర్యవేక్షణలో నిర్వహించారు. జనగాం జిల్లాకు చెందిన ఫైటర్స్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నుండి మాస్టర్ కె. కార్తీక్ గ్రేడింగ్‌కు ఎగ్జామినర్‌గా వ్యవహరించారు.గ్రేడింగ్ పరీక్ష సమయంలో, విద్యార్థులు కటా, దాడులు, కిక్‌లు, బ్లాక్‌లు, పంచ్‌లు, ఆయుధ శిక్షణ మరియు స్పారింగ్‌తో సహా వివిధ కరాటే పద్ధతులను ప్రదర్శించడం ద్వారా వారి నైపుణ్యాలను క్రమశిక్షణను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఝాన్సీ మేడమ్, కేంబ్రిడ్జ్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీ శాంతన్ కుమార్ మరియు వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి వినతిని జె పాల్గొన్నారు, వారి ప్రోత్సాహం, మద్దతు విద్యార్థులను ప్రేరేపించింది. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో మరియు విద్యార్థులలో మార్షల్ ఆర్ట్స్‌ను ప్రోత్సహించడం లో సహకరించినందుకు పాఠశాల యాజమాన్యం, ప్రముఖులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ప్రైవేట్ బస్సు బోల్తా ఐదుగురు ప్రయాణికుల మృతి

ఛత్తీస్‌గఢ్ లోని జాష్‌పూర్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మరికొన్ని గంటల్లో తమ గమ్య స్థానం చేరుకుంటామనే లోపు మృత్యు ఒడిలోకి చేరుకున్నారు. ఒక ప్రైవేట్ బస్సు బోల్తా పడటంతో ఐదుగురు మృతి చెందగా, 20 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను దగ్గరలోని ఆస్పత్రులకు తరలించారు. తప్కరా పోలీస్ స్టేషన్ పరిధిలోని గోడాంబ గ్రామ సమీపంలో బస్సు అదుపు తప్పి బోల్తా పడటంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లోని కుర్దేగ్ నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని కుంకురి పట్టణం వైపు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురి కావడంతో బస్సులో ఐదుగురు మృతి చెందారని జాష్‌పూర్ సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ లాల్ ఉమేద్ సింగ్ తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో 24 మంది ప్రయాణికులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 6**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజులు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై మహబూబాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ హౌసింగ్ సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సన్నాహక సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు కొట్టుకోవడానికి జాగా ఉంది కానీ చాలా వరకు ఎల్ 3 వరకు ఉన్నాయి దాని ఎల్ 1 కి మార్చి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. నా నియోజకవర్గంలో వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి ప్రాంతాలలో ఇసుక మీద చాలా కుటుంబాలు గత కొన్ని ఏండ్లగా ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వారికి ఒక్క ఇసుక పాలసీ తీసుకోని రావాలని మంత్రి ని కోరారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ జరుగుతుందా లేదా ప్రజలకు ఎలాంటి అవగాహన సదస్సు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ, ఒక స్పెషల్ బృందాలతో లింగ నిర్ధారణ చేస్తున్నారని నా దృష్టికి వచ్చింది సెంటర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ సమావేశానికి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళీ నాయక్, దొంతి మాధవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

## స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

» హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 6**





స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ లోని డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పూల్ పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులతో చర్చించారు. పూల్ పరిసరాల్లో జరుగుతున్న మరమ్మతులు, సౌకర్యాల అభివృద్ధి పనులను సమీక్షిస్తూ ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. సిమ్మింగ్ పూల్ పనులపై హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోత్ అశోక్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఐఐసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.. స్విమ్మింగ్ పూల్‌ను ప్రజలకు మరింత ఉపయోగకరంగా మార్చేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పూల్‌కు వచ్చే యువత, విద్యార్థులు, క్రీడాకారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పూల్ నిర్వహణలో ప్రమాణాలు పాటిస్తూ క్రీడాకారులు సురక్షితంగా సాధన చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని పేర్కొన్నారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఏప్రిల్ ఒకటి నుండి స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్, సంబంధిత శాఖల ఇంజనీర్లు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలు చేయాలి

» ఓయూ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడి డాక్టర్ ఎం.ప్రసాద్

**భారతీయ వెలుగు / హైదరాబాద్,ఫిబ్రవరి 6**






వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను పెంచుతాయని ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం హెచ్ ఓడీ డాక్టర్ ఎం.ప్రసాద్ అన్నారు. జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో 'న్యూరోనోవా సైన్స్ ఫెస్ట్' ను నిర్వహించారు. విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన ప్రాజెక్టులను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిశోధనలపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులు పరిశోధనా రంగంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. యువత తమ బాధ్యతలను గుర్తించి సరైన మార్గంలో పయనించాలని కోరారు. కొత్త పరిశోధనలు చేస్తూ విద్యార్థులు శాస్త్రవేత్తల స్థాయికి ఎదగాలని అన్నారు. మానవ వికాసానికి కొత్తక్రొకొ ఆవిష్కరణలు జరపవలసి ఉంటుందని అన్నారు. విద్యార్థి దశలో పరిశోధన తత్వాన్ని విజ్ఞాన ప్రదర్శనల ద్వారా చేకూరుతుందని అతను చెప్పారు. ప్రతి విద్యార్థి విజ్ఞాన ప్రదర్శన పోటీలో పాల్గొని తన విజ్ఞతను ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ర్యాంప్ వాక్ ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డి. జోసఫిన్ రెడ్డి, కార్యదర్శి ఎ. శశికిరణ్ రెడ్డి, ఎన్. నీతారెడ్డి, సంతోష్ రెడ్డి, మధుసూధన్, ఓఏ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ప్రభుత్వ ఐటిఐలో జాబ్‌మేళా

- 9న జరిగే మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా- 2026 ను ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు విజయవాడ ప్రభుత్వ ఐటిఐ నందు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా - 2026 లో వివిధ కంపెనీలు హాజరై అర్హులైన ఐటిఐ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అయన తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు గత ఏడాది (2025) తుది సంవత్సరం పరీక్షలు వ్రాసిన విద్యార్థులందరూ అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అయన గుర్తు చేశారు. 0వ తరగతి, ఐటిఐ మార్కుల మెమోలు, ఎస్ టి సి సర్టిఫికెట్ లు, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, కుల ధ్రువీకరణ పత్రం మొత్తం మూడు సెట్లు జిరాక్స్ కాపీలు ఒరిజినల్ లతో కూడి అభ్యర్థులు మేళాకు తీసుకురావాలని తెలిపారు.

ఃూవున ఐటిఐ పాస్ అయి అప్రెంటిస్ పూర్తి కాని అభ్యర్థులు (అన్ని ట్రేడ్ ల వారు) ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళ - 2026 కు మార్చి 9వ తేదీ ఉదయం 9 గంటలకు గవర్నమెంట్ ఐటిఐ విజయవాడ కేంద్రం

లో అన్ని ఒరిజినల్స్ మరియు జిరాక్స్ సెర్టిఫికెట్ లతో హాజరై అర్హత మేరకు ఉద్యోగ అవకాశాలు పొందాలని ప్రిన్సిపల్ కనకారావు తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ కార్యక్రమం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 6**

పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి పనిచేస్తాం -- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

జమ్మికుంట:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలను



మరింత సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమం ఎంతో కీలకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రతిజ్ఞ చేస్తూ మాట్లాడుతూ -- "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 99



రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 2026 మార్చి 6వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి మున్సిపాలిటీ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని, మనసా వాచా కర్మణా నా వంతుగా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని" ప్రతిజ్ఞ చేశారు.

పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, చెత్త నిర్వహణ, డ్రైనేజీ శుభ్రత, రోడ్ల పరిశుభ్రత, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రతి వార్డులో పారిశుధ్య కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రభుత్వం చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తేనే పట్టణాన్ని అందంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో పనిచేస్తే జమ్మికుంట పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

అలాగే పట్టణంలోని ప్రతి వార్డులో శుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిశుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, అందుకే ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యండి అయాజ్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల అమలుపై చర్చించారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ పిలుపునిచ్చారు.

## వివాహ వేడుకలో ఉద్రిక్తత -- యువకుడిపై దాడి,

– తండ్రి--కొడుకులపై కేసు నమోదు చేసిన పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 6**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో జరిగిన ఒక వివాహ వేడుకలో చిన్నపాటి వాగ్వాదం తీవ్ర గొడవగా మారి యువకుడిపై దాడికి దారితీసిన ఘటన కలకలం రేపింది. బాధితుడి ఫిర్యాదు మేరకు జమ్మికుంట పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

వివరాల్లోకి వెళితే... జమ్మికుంట పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీకి చెందిన దయ్యాల సుధాకర్ (తండ్రి రాజయ్య) మార్చి 6, 2026న ఆబాది జమ్మికుంటకు చెందిన భైరవేణి రమేష్ తన స్నేహితుడి చెల్లెలి వివాహానికి హాజరయ్యాడు. వివాహ కార్యక్రమంలో స్నేహితులకు సహాయం చేస్తూ సుధాకర్ అక్కడ భోజనాల వడ్డింపు పనిలో పాల్గొంటున్నాడు.

ఈ సమయంలో అదే గ్రామానికి చెందిన బోళ్ల స్వామి అక్కడికి వచ్చి భోజనాల వద్ద అనవసరంగా గొడవకు దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మాటల తగాదా క్రమంగా తీవ్రరూపం దాల్చడంతో అక్కడే ఉన్న బకెట్‌ను తీసుకొని సుధాకర్‌పై బోళ్ల స్వామి దాడి చేసినట్లు తెలిపారు. ఈ ఘటనతో అక్కడ ఉన్న వారంతా ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారని, వివాహ వేడుకలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని తెలిసింది.

దాడి జరిగిన తర్వాత సుధాకర్ అక్కడి నుంచి బయటకు వచ్చి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. అయితే కొంతదూరం వెళ్లిన తర్వాత బోళ్ల స్వామి మరియు అతని కుమారుడు బోళ్ల వినాయక కలిసి అతని వాహనాన్ని అడ్డగించి మళ్లీ గొడవకు దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇద్దరూ కలిసి సుధాకర్‌ను దుర్భాషలాడుతూ చేతులతో దాడి చేసి, ప్రాణాలు తీస్తామని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు తెలిపాడు.

ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జమ్మికుంట పోలీసులు బోళ్ల స్వామి మరియు బోళ్ల వినాయకలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. వివాహ వేడుకలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తూ తదుపరి చర్యలు చేపడుతున్నట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు

## టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ బాధ్యతలు స్వీకరించిన రవిచంద్ర

టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రికుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

## ఆప్కాస్‌లో మరణించిన వారి కటుంబ సభ్యులకు ఉద్యోగాలు

– సిఐటియూ ఆధ్వర్యంలో కార్మికుల ఆందోళన

జివిఎంసి ఆప్కాస్ లో పనిచేసి మరణించిన, రిటైర్ అయిన పారిశుధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. నూకరాజు, ఉరికూటి రాజు డిమాండ్ చేశారు. ఆప్కాస్ లో పనిచేసి, రిటైర్ అయిన, మరణించిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,జివిఎంసి పారిశుధ్య విభాగం, నీటిపారుదల, యుజిడి, వెటర్నరీ, పార్కులు వంటి విభాగాలలో పనిచేస్తున్న ఆప్కాస్ కార్మికులలో చనిపోయిన, రిటైర్ అయిన వారి స్థానంలో, వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలన్నారు. వారందరికీ ఆప్కాస్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.వరప్రసాద్,జె.ఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున కార్మికులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్‌పై అవగాహన -- సమన్వయ సమావేశం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:మార్చి 6**

జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ కార్యక్రమంపై వైద్యాధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు ఓరియంటేషన్ కమ్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా అతారి, హుజురాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ చందు హాజరై వ్యాక్సినేషన్ కార్యక్రమం అమలు విధానం, లక్ష్యాలు, ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అంశాలపై వైద్య సిబ్బందికి వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) ఇన్ఫెక్షన్ దీర్ఘకాలంగా కొనసాగినప్పుడు మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ ప్రమాదకరమైన వ్యాధిని నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో కీలకమైనదని వివరించారు. గర్భాశయ క్యాన్సర్‌కు ఇది ప్రాథమిక నివారణగా పనిచేసే ముఖ్యమైన టీకా అని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో కనిపించే క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ఉందని తెలిపారు. భారత్‌లో మహిళల్లో కనిపించే క్యాన్సర్లలో ఇది రెండో అత్యంత



సాధారణ క్యాన్సర్‌గా నమోదవుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో వచ్చే ఈ ప్రమాదకర వ్యాధి నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం హెచ్‌పీవీ వ్యాక్సిన్లు లక్ష్యంగా చేసుకున్న హై-రిస్క్ హెచ్‌పీవీ రకాల నుంచి రక్షణ కల్పించడంలో దాదాపు 100 శాతం వరకు సమర్థవంతంగా పనిచేస్తాయని తెలిపారు. ఈ వ్యాక్సిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు యోని క్యాన్సర్, వల్వర్ క్యాన్సర్, కొన్ని రకాల గొంతు క్యాన్సర్లు మరియు జననేంద్రియ మొటిమలను నివారించడంలో కూడా సహాయపడుతుందని వివరించారు.

అలాగే ఈ నెల 8వ తేదీ ఆదివారం నుండి జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రతిరోజు ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. మూడు నెలల పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు వెల్లడించారు.

ఈ వ్యాక్సిన్ 14వ సంవత్సరం జన్మదినం పూర్తి చేసుకుని ఇంకా 15వ జన్మదినం జరుపుకోని బాలికలకు ఇవ్వబడుతుందని తెలిపారు. అర్హులైన బాలికలు తమ వెంట ఆధార్ కార్డు తీసుకుని వచ్చి ఈ వ్యాక్సిన్ పొందవచ్చని సూచించారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమైనదని, ఎలాంటి భయం లేకుండా బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చని వైద్యులు తెలిపారు.

అర్హత కలిగిన బాలికల తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలికల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ముందస్తు జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్ వేయించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. అందుకే ప్రతి అర్హత గల బాలిక తప్పకుండా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని వైద్యులు సూచించారు.

ఈ సమావేశంలో జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెంట్ డాక్టర్ బి. రమేష్, వైద్యాధికారులు డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, వైద్య సిబ్బంది మరియు ఇతర ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

## జమ్మికుంట మున్సిపాలిటీలో బీజేపీ కౌన్సిలర్లకు ఘన సన్మానం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట:మార్చి 6**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కౌన్సిలర్లను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీకి చెందిన నూతన కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన, శంకర్, గుర్రం కావ్య, పరశురాం లను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కౌన్సిలర్ల విజయాన్ని శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు నిరంతరం శ్రమిస్తామని అన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల





అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పని చేస్తామని పేర్కొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామని అన్నారు. జమ్మికుంట పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేష్ నూతన కౌన్సిలర్లను శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కౌన్సిలర్లు కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రజల అభివృద్ధే పార్టీ లక్ష్యమని, ఆ దిశగా ప్రతి నాయకుడు పనిచేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రేపల్లి సంపత్ రావు, బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, ఇల్లంతకుంట మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, పల్లపు రవి, మోతే స్వామి, ఇటికాల సరూప, కొమ్ము అశోక్, నీలం కుమార్, కొండ్లె నాగేష్, లోకిని రాజేష్, కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, యమ్సాని సమ్మయ్య, కన్నబోయిన బద్రి, దేవు నవీన్, కుంభాల వెంకటరాజ్యం, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా బీజేపీ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. పార్టీ శ్రేణులు నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.

## అసోంలో కూలిన సుఖోయ్ యుద్ధవిమానం

అస్సాంలోని కర్బీ ఆంగ్లాంగ్‌లో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ జెట్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు చనిపోగా.. వారిలో ఒకరైన ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ దురాగ్కర్ ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లుగా సమాచారం. ఈ విషయాన్ని పూర్వేష్ తల్లిదండ్రులు మీడియాకు తెలిపారు. పూర్వేష్(28).. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ముందుగా ఈ విషయం తమకు తెలియదని.. ఆపరేషన్ సిందూర్ ముగిసిన 15 రోజుల తరువాత తెలిసిందని పూర్వేష్ తండ్రి రవీంద్ర దురాగ్కర్ తెలిపారు. యుద్ధ సమయంలో పూర్వేష్ వద్ద ఫోన్ లేదని.. యుద్ధం ముగిసిన తరువాత పూర్వేష్ తమకు కాల్ చేసి విషయం చెప్పాడని రవీంద్ర తెలిపారు. అస్సాంలో ప్రమాదం జరగడానికి ఒక రోజు ముందు తన కొడుకుతో మాట్లాడినట్లు రవీంద్ర తెలిపారు. ఇంతలోనే ఇలా జరిగిందంటూ కన్నీరుమున్నీరయ్యారు. తన కొడుకు భారత వైమానిక దళంలో భాగమైనందుకు చాలా గర్వంగా ఉందన్నారు. పూర్వేష్ ఎప్పుడు మాట్లాడినా యుద్ధ విమానాలను నడిపిన తన అనుభవాన్ని, ఐఏఎఫ్ జెట్‌ల వేగం గురించి ఎంతో ఆసక్తిగా చెబుతుండేవాడని.. తన సహోద్యోగులను ఎంతో గౌరవించేవాడని రవీంద్ర తెలిపారు. 'నా కొడుకు దేశ సేవలో తనను తాను త్యాగం చేసుకున్నాడు. పూర్వేష్ తన కలను నెరవేర్చుకున్నాడు. కానీ, తను కోరుకున్నంతగా దేశానికి సేవ చేయలేకపోయాడు. కేవలం 4 సంవత్సరాలు మాత్రమే పని చేశాడు. పది రోజుల క్రితం మా ఇంటికి వచ్చాడు. తిరిగి విధుల్లోకి చేరిన తరువాత ఇలా జరిగింది.' అంటూ రవీంద్ర విలపించారు. ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్, స్క్వాడ్రన్ లీడర్ అనుజ్ శిక్షణా మిషన్‌లో ఉన్నారు. జోర్హాట్ వైమానిక స్థావరం నుండి వీరి జెట్ టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కనిపించకుండా పోయింది. సాయంత్రం 7:42 గంటలకు సుఖోయ్‌తో కమ్యూనికేషన్ కోల్పోయినట్లు తెలిపిన అధికారులు.. జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి 60 కిలోమీటర్ల దూరంలో కూలిపోయినట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కర్ ఈ తోయిబాలో భాగమైన రెసిస్టెన్స్ ఫ్రంట్ ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారతదేశం మే 7వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే భారత భద్రతా దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసింది.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 07, 2026

# కవిత పాదయాత్రలో... పాల్గొన్న కొట్టాల యాదగిరి ముదిరాజ్





**గజ్వేల్ మార్చి 06, భారతీయ వెలుగు**
లిక్కర్ కుంభకోణం కేసులో కవిత నిర్దోషిగా బయటపడగా, ఆమె అలిపిరి నుండి తిరుమల వరకు పాదయాత్రగా వెళ్లారు. అయితే కవిత పాదయాత్రలో గజ్వేల్ కు చెందిన హైకోర్టు న్యాయవాది, జాగృతి రాష్ట్ర వైస్ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పాల్గొన్నారు. తాము గతంలో కవిత లిక్కర్ కేసు నుండి నిర్దోషిగా బయటపడాలని తిరుమల శ్రీ వెంకటేశ్వరునికి మొక్కుకోగా, శుక్రవారం పాదయాత్రగా వెళ్లి ఆ మొక్కు చెల్లించుకున్నట్లు కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత పై అక్రమ కేసు నమోదు చేసినప్పటికీ చివరకు ధర్మమే గెలిచిందని, అంతేకాకుండా కోర్టులపై సామాన్య ప్రజలకు సైతం నమ్మకం పెరిగిందని వివరించారు.

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రాణాళిక కార్యక్రమం





**గజ్వేల్ మార్చి 06, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు కార్యాలయం వద్ద ఉదయం 09:00 గంటలకు తెలంగాణ జాతీయ గీతం అలపించిన అనంతరం 99 రోజుల యాక్షన్ ప్లాన్ విజయ వంతం చేయుటకు ప్రతిజ్ఞ చేయడం జరిగినది. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ఇందిరా పార్క్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లడం జరిగినది. చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధి కోసం పాలక వర్గ సభ్యులందరూ కృషి చేయాలని తెలియజేయడం జరిగినది. అక్కడి నుండి పాత ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో కార్యాలయాని వయో వృద్దుల పెన్షన్ల కొరకు యువత కోసం రీడింగ్ ఇట్టి భవనాన్ని అందుబాటులోకి తీస్కొరవలని అక్కడ ఉన్న వార్డ్ ప్రజలు చైర్మన్ , కమీషనర్ వినపించుకోవడం జరిగినది. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి రెడ్డి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పట్టణంలో అభివృద్ధి కోసం తము ముందు ఉంటామని ఏదైనా సమస్య ఉన్నచో వారి దృష్టి తీసుకోవచ్చిన యెడల అట్టి పరిష్కరించబడునని తెలియజేసారు. అనంతరం వార్డ్ నెంబర్ 16లో పాత ఎంపీడీవో వెనుకాల శిథిలావస్థలో ఉన్న గోడలను పరిశీలించగా చైర్మన్ చందన రవీందర్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కమీషనర్ =. వెంకటగోపాల్ అదేశించి, పారిశుధ్య పనులను ప్రారంభించడం. వార్డులలో శుభ్రత, మురికి కాలువలలో దోమల నివారణ చేయు మిశ్రమాన్ని పీచుకరి చేయుట మరియు క్రిమిసంహారక బీల్చింగ్ పౌడర్ వేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ కళ్యాణ్ కార్ పద్మా బాయ్ నర్సింగ్ రావు మరియు కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, సెక్షన్ హెడ్లు, మెప్మా సిబ్బంది, SHG సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది పలుగోనడం జరిగినది.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**మర్కుక్ మార్చి 06 భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చెబర్తి లో బబ్బురి చంద్రమౌళి అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,వార్డ్ సభ్యులు అనిల్ కు మనో ధైర్యం కల్పించారు, వారితో పాటు గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్, భాలనరసయ్య గౌడ్ తదితరులు ఉన్నారు

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం:సింగపురం ఇమ్మానియేల్ రాజ్



**భారతీయ వెలుగు జనగాం జిల్లా**
అనారోగ్యంతో మృతి చెందిన భాష మేష బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు యువనాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండల్ నష్కల్ గ్రామానికి చెందిన భాష మోష ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మోష చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి మణీ,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కోర్నెల్,బిసి సెల్ అధ్యక్షులు కండ్లకోలు బాలరాజు,అరూరి డేవిడ్,బాలస్వామి,బట్టమేకల శివరాజ్,గణేష్,రాజు,ప్రతిష్. తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు నాచగిరి ఆహ్వాన పత్రిక అందజేత



**వర్గల్ మార్చి 06, భారతీయ వెలుగు**
తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొశీదుతున్న సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచగిరి శ్రీలక్ష్మి నృసింహా క్షేత్ర నవాహ్నిక బ్రహ్మోత్సవాలు మార్చి 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనుండగా శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి,గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆలయ కమిటీ ఆహ్వాన పత్రిక అందజేశారు. పాలక మండలి అధ్యక్షులు రవీందర్ గుప్త, ఆలయ కార్య నిర్వాహణ అధికారి రంగాచారి, వేద పండితులు కృష్ణమాచారి, జగన్నాథచార్యులు, గోపాలకృష్ణ శర్మ కార్య నిర్వహణ అధికారి సహాయకులు సుధాకర్ నాగరాజు శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక, స్వామివారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఆయనను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సొంతింటి కళ ను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

» ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సర్పంచ్

» గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి



**చిగురుమామిడి, మార్చి 06, భారతీయ వెలుగు**
చిగురుమామిడి మండలంలోని ఓగులాపూర్ గ్రామంలో నిర్మాణమైన ఇందిరమ్మ ఇల్లును గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి లు రిబ్బన్ కట్ చేసి,కొబ్బరికాయ కొట్టి గృహప్రవేశం చేశారు, సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ద్వారా సొంతింటి కలను నిజం చేస్తుందని,పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకరి స్వరూప, గ్రామశాఖ అధ్యక్షులు ఏంద్రా అనిల్, వార్డ్ సభ్యులు జెల్ల అజయ్, నాయకులు కవ్వంపెల్లి రమణ, ఇల్లందుల రాజు, తాటిపెల్లి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం

» స్వామివారికి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**బోడుప్పల్ ప్రతినిధి మార్చ్ 6 భారతీయ వెలుగు**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్లో శ్రీభూ, నీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠా మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి కోసం నిర్వాహకులు చేస్తున్న సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తూముకుంట్ల ప్రసన్న లక్ష్మీ, మద్ది యుగేందర్ రెడ్డి, గడీల జగన్ రెడ్డి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులకు ఐరస్ తిప్పలు

» గంటల తరబడి. ఎదురుచూసి .వెనుదిరుగుతున్న కూలీలు

» ఫీల్డ్ అసిస్టెంట్ కే. బాలరాజు గౌడ్



**గజ్వేల్ మార్చి 06, భారతీయ వెలుగు**
ఉపాధి హామీ పనిలో కేంద్రం తీసుకొచ్చిన కొత్త అటెండెన్స్ విధానంతో సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో పనులకు ఆటంకాలు కలుగుతున్నాయి రాష్ట్రంలో కూలీల ఈకెవైసీ అప్డేట్ ప్రక్రియ పూర్తి కావచ్చినప్పటికీ నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) యాప్ లో మాత్రం కూలీల డెటా పూర్తిస్థాయిలో కనిపించడం లేదు మరోవైపు ఈనెల ఒకటి నుంచి అటెండెన్స్ కోసం గ్రూప్ ఫోటోకు బదులు ఎన్ ఎం ఎం ఎస్) యాప్ లో ఒక్క కూలి ఐరస్ తీసుకోవాలని నిర్ణయించారు కానీ మూడు రోజులు గడుస్తున్న సగానికి పైగా కూలీల ఐరస్ యాప్ లో కాప్చర్ కావడం లేదు దీంతో పనికి వెళ్లిన కూలీలు గంటల తరబడి వేచి ఉండి చివరికి పని చేయకుండానే వెనుదిరుగుతున్నారు ఇలా మూడు రోజులుగా పని ప్రదేశాల నుంచి తిరిగి వస్తుండడంతో కూలీల అసహనం వ్యక్తం చేస్తున్నారు కొత్తగా మొబైల్ ఫోన్లు టాప్ యాప్ లను అందిస్తే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇస్తే అటెండెన్స్ ప్రాబ్లం లేకుండా ఉంటది ఫీల్డ్ అసిస్టెంట్ గజ్వేల్ మండల్ కే. బాలరాజు గౌడ్ తెలిపారు

# వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం.



**భారతీయ వెలుగు బెజ్జంకి,మార్చి6:**
సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం ఈ కార్యక్రమానికి మొదటి విడతలో మండలంలోని 12 గ్రామాల వార్డు సభ్యులు హాజరయ్యారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ పంచాయతీ బాధ్యతలు , విధులపై అధికారుల ద్వారా అవగాహన కల్పించారు.అధికారులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, ప్రజలకు ప్రభుత్వ పథకాలను సక్రమంగా చేరవేయాలని సూచించారు.

# రైతు వేదికలో ప్రధాన మోదీ పోస్ట్ బడ్జెట్ వెబినార్ కు అపూర్వ స్పందన





**జగదేవపూర్ మార్చ్ 06 భారతీయ వెలుగు**
జగదేవపూర్ మండలంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌కు సంబంధించిన ముఖ్యాంశాలను వివరించేందుకు శుక్రవారం జగదేవపూర్ రైతు వేదికలో పోస్ట్ బడ్జెట్ వెబినార్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రధానమంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు.ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల సమన్వయంతో సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి సంబంధించిన పథకాలు, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై వెబినార్ ద్వారా వివరాలు అందించబడ్డాయి.ఈ కార్యక్రమం ద్వారా రైతులు ప్రభుత్వ బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయించిన ప్రాధాన్యత, కొత్త అవకాశాలు మరియు రైతులకు ఉపయోగపడే పథకాల గురించి అవగాహన పొందారు.
ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జగదేవపూర్ వసంతరావు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం రేడియో స్టేషన్ లో కట్టెకోలకు సత్కారం

» ఉగాది కవి సమ్మేళనంలో కవితా గానం

» నరసయ్యను అభినందించిన స్టేషన్ డైరెక్టర్ శంకర్రావు



**ఖమ్మం మార్చి 6:భారతీయ వెలుగు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రంలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యకు ఘన సత్కారం లభించింది. కొత్తగూడెం రేడియో స్టేషన్ డైరెక్టర్ కొలిపాక శంకర్రావు ఆధ్వర్యంలో ఖమ్మం భద్రాది కొత్తగూడెం జిల్లాలకు చెందిన కవులు, కవయిత్రుల చేత శుక్రవారం పరాభవ నామ ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. వ్యాఖ్యాతగా కట్టా రామకృష్ణ వ్యవహరించారు. ఈ కవి సమ్మేళనంలో కట్టెకోల చిన నరసయ్య అమానవీయ యుద్ధాలు అనే శీర్షికన రచించిన కవితను ఆలపించారు. ప్రపంచంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ కవిత సమాజానికి అద్దం పట్టిందని ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ శంకర్రావుతో పాటు పలువురు నరసయ్యను అభినందించారు. అనంతరం కట్టెకోలను పూలు, పండ్లతో తువ్వాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక





**గజ్వేల్ మార్చి 06,భారతీయ వెలుగు**
గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, గజ్వేల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం. పరిశుభ్రత, పారిశుధ్యం, సంస్థల నిర్వహణ, రికార్డుల నిర్వహణ మరియు పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలుగా ఈ కార్యక్రమం చేపట్టబడింది.ఈ ప్రత్యేక కార్యక్రమం ఈ నెల 6 నుండి 15 వరకు 10 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కాలేజ్ ప్రాంగణ పరిశుభ్రత, పారిశుధ్యం, భవనాల నిర్వహణ, మౌలిక వసతుల సంరక్షణ, రికార్డుల సక్రమ నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం కాలేజ్ స్థాయిలో డిజిటల్ పరిపాలనను బలోపేతం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించబడుతుంది.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనితా అబ్రహాం ఆధ్వర్యంలో, ముఖ్య అతిథి డా. రాఘవీర్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినుల సమక్షంలో క్యాంపస్ క్లీనింగ్ డ్రైవ్ మరియు మొక్కల నాటడం ద్వారా ప్రారంభించి స్వచ్ఛత ఔర్ ప్రబంధన్‌పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడింది. అలాగే కార్యక్రమాల అమలును పర్యవేక్షించడానికి వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు.

# జిపి బిల్డింగ్, అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే రోహిత్...

**మెదక్ ప్రతినిధి మార్చ్ 6 భారతీయ వెలుగు**



రామాయంపేట మండలం వెంకటాపూర్(ఆర్ ) గ్రామంలో నిర్మించనున్న అంగన్వాడీ భవనం, గ్రామ పంచాయతీ భవనం పనులకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ, అంగన్వాడి సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి వాటి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ భవన నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేసేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే రోహిత్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 07, 2026



# అందుకే నేలపై కూర్చొని తినాలట!

ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! కానీ కుర్చీ కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

ఈరోజుల్లో నేల మీద కూర్చొని భోజనం చేసేవారు చాలా తక్కువమందే! కానీ కుర్చీ కంటే నేలపై కూర్చొని తినడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు. కాళ్లు ముడుచుకొని నేల మీద కూర్చోవడం వల్ల ఆరోగ్యపరంగా పలు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

**కండరాలు దృఢంగా!**

నేల మీద కూర్చొని తినడం చాలా సౌకర్యంగా ఉంటుంది. అలాగే దీనివల్ల పొట్ట చుట్టూ ఉండే కండరాల్లో నొప్పి ఉంటే తొలగిపోయే అవకాశం ఉంటుందట. ఇలా రోజూ కింద కూర్చొని తినడం అలవాటు చేసుకుంటే కండరాల్లో కదలిక పెరిగి అవి ఫ్లెక్సిబుల్‌గా, దృఢంగా మారతాయి. అలాగే ఈ భంగిమ వివిధ రకాల శారీరక నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందంటున్నారు నిపుణులు.

**జీర్ణక్రియ సాఫీగా..**

కింద కూర్చొని నేలపై ప్లేట్ పెట్టుకుని తినడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంటున్నారు నిపుణులు. ఈ ప్రక్రియలో భోజనం నోట్లో పెట్టుకోవడానికి ముందుకు వంగడం, తిరిగి వెనక్కి రావడం.. ఇలా వెంటవెంటనే చేసే భంగిమల వల్ల ఆహారం జీర్ణం కావడానికి అవసరమైన ఆమ్లాలు శరీరంలో ఉత్పత్తవుతాయట. తద్వారా జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే శరీరానికి కావాల్సిన శక్తి కూడా అందుతుంది.

**బరువు తగ్గచ్చు..**

నేలమీద కూర్చొని భోంచేయడం వల్ల బరువు కూడా తగ్గచ్చుట! అదెలాగంటే.. సాధారణంగా మనకు సరిపోయేంత తిన్నామా? లేదా? అనే విషయం తెలియడానికి పొట్ట నుంచి మెదడుకు సిగ్నల్స్ అందించే నాడి ఒకటి ఉంటుంది. డైనింగ్ టేబుల్‌పై తినడం కంటే కింద కూర్చొని తినడం వల్ల ఈ నాడి మరింత సమర్థంగా పనిచేస్తుందట! కాబట్టి మనకు సరిపోయేంత ఆహారం మాత్రమే తీసుకుంటాం.. ఫలితంగా బరువును అదుపులో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**బంధాలు పటిష్టం..**

ఒకసారి మీ కుటుంబ సభ్యులందరితో కలిసి హాయిగా కింద కూర్చొని తినండి.. మనసుకు ఎంత ప్రశాంతంగా ఉంటుందో మీకే

# ఒకప్పటి ఇంటి పనులే నేటి వ్యాయామాలు



**ఒకప్పుడు...**

మహిళలు ఎక్కువగా వంటగదులకే పరిమితమైనా... అదే వారికి జిమ్... ఇంటి వరండాలే వాకింగ్ ట్రాక్.. విసుర్రాయి, రుబ్బురోలు వంటివే డంబెల్స్... ఇవన్నీ కలిపి ఒంటికి శ్రమనందించేవి. దాంతో సహజంగానే వాళ్లు ఆరోగ్యంగా, దృఢంగా ఉండేవారు.

**ఇప్పుడు...**

సౌకర్యాలు పెరిగాయి. చిటికెలో పనులు పూర్తిచేసే గ్యాడ్జెట్లు, మెషీన్లు ఎన్నో వచ్చాయి. దాంతో శారీరక శ్రమ తగ్గింది. అనారోగ్యాలు పెరిగాయి. ఫలితంగా ఫిట్‌నెస్ కోసం... జిమ్‌లకు, యోగా సెంటర్లకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. రకరకాల వ్యాయామాలను సాధన చేస్తున్నాం. అయితే, వాటిని ఎప్పుడైనా శ్రద్ధగా గమనించారా? మన అమ్మమ్మలు, నానమ్మలు అలవోకగా చేసిన ఇంటి పనులే అవన్నీ. ఎందుకిలా? ఇంతకీ ఆ పనులు అందించే ఫలితాలేంటి? ఇప్పుడు వాటినెలా చేయొచ్చు? తెలుసుకుందామా...

మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమూ ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం అంటే జిమ్‌లో చెమటోడ్చడం మాత్రమే కాదు... మన శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవడం. ఇందుకు పాతకాలం ఇంటి పనుల్లో దాగి ఉన్న సైన్స్‌ను అర్థం చేసుకుంటే, ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. అందుకే, ఇప్పుడవి... యోగా మ్యాట్‌పైన, జిమ్ ఫ్లోర్‌పైన, డాన్స్ స్టేజ్‌పైన కొత్త రూపంలో కనిపిస్తున్నాయి. ఇంతకీ అవేంటో తెలుసా...

**1. తిరగలి విసరడం**

పూర్వం పొలం నుంచి నేరుగా తెచ్చిన ధాన్యపు గింజలు, కందులు, పెసలు, మినుములు వంటివాటిని తిరగలితో విసిరేవారు. వాటిని పప్పులుగా, పిండిగా మార్చేవారు. ఇందుకోసం కాళ్లు చాచి కూర్చుని, బలమంతా ఉపయోగించి తిరగలిని గుండ్రంగా తిప్పేవారు. దీన్నే 'చక్కీ చలనాసనం' అని పిలుస్తున్నాం. ఇది పొట్ట దగ్గర కొవ్వును తగ్గించి, వెన్నెముకను దృఢంగా ఉంచుతుంది. అదే పిండి రుబ్బడానికి బదులుగా కోర్ రొటేషన్/ఆబ్లిక్ ట్విస్ట్స్ వంటివాటిని ఎంచుకుంటున్నాం. ఈ పని నడుము చుట్టూ ఉన్న కొవ్వుని కరిగిస్తుంది. వెన్నెముక ఫ్లెక్సిబిలిటీని పెంచుతుంది.



**2. దంచడం**

అమ్మమ్మల తరంలో ఇంటిల్లిపాదికి అవసరమైన ఆహారం కోసం..రోట్లో పప్పులు, వడ్లు వంటివి వేసి దంచేవారు. ఇందుకోసం బరువైన రోకలిని పైకెత్తి సులువుగా కిందకు దించేవారు. ఈ పనులకు కనీసం గంటైనా సమయం పట్టేది. ఇవి చేతులు, భుజాలకు మంచి వ్యాయామాన్ని అందించేవి. వీటినే ఇప్పుడు వెయిట్ లిఫ్టింగ్ కసరత్తులు అంటున్నారు. స్ట్రెచెస్, బాటిల్ రోప్స్, డంబెల్ ఓవర్‌హెడ్స్ ప్రెస్... వంటివి చేతులు, భుజాల కండరాల దృఢత్వం కోసం చేస్తున్నారు.



**3. ఊడ్చడం- ముగ్గులు పెట్టడం**

ఒకప్పుడు మహిళల దినచర్య... తెల్లవారు జామునే లేచి ఇల్లూ వాకిలీ ఊడ్చడంతోనే మొదలయ్యేది. ఆపై గుమ్మం ముందు కళ్లాపి చల్లి ముగ్గులు పెట్టేవారు. ఇది ఒకరకంగా 'మలాసనం' లాంటిదే. ఇది జీర్ణక్రియకు నడుము కింది భాగాన్ని, కాళ్లను దృఢంగా మారుస్తుంది.

**4. బట్టలు ఉతకడం**

ఇప్పుడంటే వాషింగ్ మెషీన్లు వచ్చాయి కానీ... ఒకప్పుడు అందరం దుస్తుల్ని చేత్తోనే ఉతికేవాళ్లు. ముఖ్యంగా వాటిని బలంగా ఎత్తి బండకేసి కొట్టడం, చేతులతో రుద్దడం, వంగి దుస్తుల్ని నీళ్లల్లో జాడించడం, గట్టిగా పిండి ఆరేయడం వంటి పనులన్నీ శ్రమను కలిగించేవే. ఇలానే 'ఉత్తానాసనం' చేతుల కండరాలకు బలాన్నీ, ఇతర శరీర భాగాలకు స్ట్రెచ్‌నీ ఇస్తుంది.

మరికొన్ని..: స్క్వాట్స్, సిటప్స్‌కి బదులుగా తడిబట్ట పెడితే... కాళ్లు, తుంటి భాగం బలపడతాయి. అలానే ఇప్పుడు నీళ్లు తోడటానికి బావులు లేవు కదా! అందుకే కాసేపు డెడ్‌లిఫ్ట్స్, లాట్ పుల్‌డౌన్... వంటివి చేయండి. వెన్నెముక, భుజాల బలంతోపాటు కోర్ స్టెబిలిటీ మెరుగవుతుంది.

అలాగని... 'ఈ రోజుల్లో మహిళలు ఇంట్లో పనులు చేయడం మానేశారు' అనకండి. స్త్రీలకు కొత్త బాధ్యతలు వచ్చి చేరాయి. పైగా చిన్న కుటుంబాలు... ప్రతి పనికీ గ్యాడ్జెట్ తప్పనిసరి. దాంతో ఫ్లెక్సిబిలిటీ తగ్గి, బరువూ పెరుగుతున్నారు. కాబట్టి ఆ పనులు చేయలేనప్పుడు ఈ వ్యాయామాలు చేయాల్సిందే కదా!



TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 07, 2026



# ఆసీస్‌తో ఏకైక టెస్టు.. భారత్ 198 ఆలౌట్

ఆస్ట్రేలియా పర్యటనలో భారత మహిళా జట్టు ఏకైక టెస్టు ఆడుతోంది. ఇప్పటికే వన్డే, టీ20లను ఆడిన సంగతి తెలిసిందే. పొట్టి సిరీస్‌ను భారత్ గెలుచుకోగా.. వన్డే సిరీస్‌ను ఆసీస్ సొంతం చేసుకుంది. ఇప్పుడు పెర్త్ వేదికగా జరుగుతోన్న పింక్‌బాల్ టెస్టులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకే ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్ (52) హాఫ్ సెంచరీ సాధించింది. ఆసీస్ బౌలర్ అన్నాబెల్ సదర్లాండ్ (4/46), లూసీ హమిల్టన్ (3/31), బ్రౌన్ (2/41), గార్డెనర్ (1/39) దెబ్బకు భారత్ కుదేలైంది.

రోడ్రిగ్స్‌తోపాటు మరో ఇద్దరు..

టాస్ నెగ్గిన ఆసీస్ బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియాకు శుభారంభం దక్కలేదు. టాప్ బ్యాటర్ స్మృతి మందాన (4) త్వరగానే పెవిలియన్‌కు చేరింది. అనంతరం షెఫాలీ వర్మ (35), ప్రతీకా రావల్ (18) కాసేపు ఇన్నింగ్స్‌ను నడిపించారు. వీరిద్దరూ స్వల్ప వ్యవధిలోనే ఔటయ్యారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (19) దూకుడుగా ఆడే క్రమంలో పెవిలియన్‌కు చేరింది. దీప్తి శర్మ (7), రిచా ఘోష్ (11), స్నేహ్ రాణా (5) నిరాశపరిచారు. వరుసగా వికెట్లు పడుతున్నా సరే ఓ వైపు జెమీమా మాత్రం హాఫ్ సెంచరీతో ఆకట్టుకుంది. ఆఖర్లో కాశ్వీ గౌతమ్ (34) కాస్త దూకుడుగా ఆడి భారత స్కోరు బోర్డును 200కి చేరువ చేసింది.

# భారత్‌తో పింక్‌బాల్ టెస్టు.. ఆసీస్ స్కోరు 96/3

పెర్త్ వేదికగా పింక్ బాల్ టెస్టులో ఆస్ట్రేలియా - భారత మహిళా జట్లు తలపడుతున్నాయి. తొలి రోజు ఆట ముగిసేసరికి ఆసీస్ 3 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసింది. క్రీజులో పెర్రీ (43లి), అన్నాబెల్ సదర్లాండ్ (20లి) ఉన్నారు. ఓపెనర్ జార్జియా వోల్ (2), ఫోయబ్ లిట్చ్‌ఫీల్డ్ (9), హీలే (13) విఫలమయ్యారు. భారత బౌలర్లలో సయాలి 2, క్రాంతి గౌడ్ ఒక వికెట్ తీశారు. హీలే ఇచ్చిన క్యాచ్‌ను జెమీమా అద్భుతంగా ఒడిసిపట్టింది. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఆసీస్ ఇంకా 102 పరుగులు వెనుకబడి ఉంది.

జెమీమా హాఫ్ సెంచరీ

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. స్టార్ బ్యాటర్ స్మృతి మందాన (4) విఫలమైంది. షెఫాలీ వర్మ (35), ప్రతీకా రావల్ (18) కాసేపు ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. అయితే, స్వల్ప వ్యవధిలో వారిద్దరూ ఔట్ కావడంతో భారత్ ఇబ్బందుల్లో పడింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (19), దీప్తి శర్మ (7), రిచా ఘోష్ (11), స్నేహ్ రాణా (5) పెద్దగా ప్రభావం చూపించలేదు. వరుసగా వికెట్లు పడుతున్నా సరే.. జెమీమా రోడ్రిగ్స్ (52) నిలకడగా ఆడింది. ఈ క్రమంలో టెస్టు కెరీర్‌లో నాలుగో హాఫ్ సెంచరీని పూర్తి చేసుకుంది. ఆసీస్ బౌలర్ అన్నాబెల్ సదర్లాండ్ (4/46) విజృంభణతో మరోసారి భారత్ ఇన్నింగ్స్ తడబడింది. ఆఖర్లో కాశ్వీ గౌతమ్ (34లి) అజేయంగా నిలిచింది. సదర్లాండ్ 4, హమిల్టన్ 3, బ్రౌన్ 2, గార్డెనర్ ఒక వికెట్ తీశారు.







# ఆ ఇద్దరు అదరగొడతా రనుకుంటే.. బెదిరిపోతున్నారు!

'ఈ టీ20 ప్రపంచకప్‌లో వారి బ్యాటింగ్, బౌలింగ్‌లో 'మిరాకిల్స్' చూస్తాం' అని ఇద్దరు టీమ్‌ఇండియా ఆటగాళ్లపై అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. తీరా, అసలు పోటీ మొదలవ్వగానే తేలిపోయి నిరాశపరిచారు. ఆ ఇద్దరూ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాపర్లు కావడం గమనార్హం.

## భారీ ఇన్నింగ్స్ బాకీ 'అభి'

టీ20 ప్రపంచ కప్‌లో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ, ఓపెనింగ్ భాగస్వామ్యం అద్భుతంగా ఉన్న ఒక్క మ్యాచ్ కూడా లేదు. దానికి కారణం అభిషేక్ శర్మ. ఈ టోర్నీలో అతడు ఏడు మ్యాచులు ఆడాడు. కేవలం ఒకే ఒక్క హాఫ్ సెంచరీ మాత్రమే చేశాడు. మూడు మ్యాచుల్లో వరుసగా డకౌట్లు. ఈ టోర్నీలో ఇప్పటి వరకు అతడు చేసిన మొత్తం పరుగులు 89 మాత్రమే. నాలుగు మ్యాచుల్లో ఆఫ్ స్పిన్నర్‌కే వికెట్ సమర్పించడం గమనార్హం. ఒకవైపు సంజు లేదా ఇషాన్ కిషన్ దూకుడుగా ఆడుతూ అభిషేక్‌పై ఒత్తిడి తగ్గించారు. అలాంటప్పుడు కాస్త సమయం తీసుకొంటే బాగుంటుందనేది మాజీల సూచన. కనీసం పవర్ ప్లే ముగిసేవరకూ ఔట్ కాకుండా ఉంటే చాలు.. అతడు క్రీజ్‌లో ఉన్నాడంటే ఎప్పుడైనా హార్డ్ హిట్టింగ్ చేస్తాడని ప్రత్యర్థి బౌలర్లు బెదురుతారు. అయితే, నంబర్ వన్ టీ20 ప్లేయర్‌కు ఇలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి బయటకు ఎలా రావాలో బాగా తెలుసు. కొద్దిగా ఓర్పు.. కొద్దిగా నేర్పు ప్రదర్శిస్తే ఫైనల్‌లో మునుపటి అభిషేక్‌ను చూడొచ్చనేది కాదనలేని వాస్తవం. మరి సంజు మాటను నిజం చేస్తూ చెలరేగిపోతాడేమో చూడాలి. ఆల్‌ది బెస్ట్ అభిషేక్..

## ఆ మిస్టరీ ఏమైంది వరుణ్?



ఈ ప్రపంచ కప్‌లో ఇప్పటికీ భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి (13) కొనసాగుతున్నాడు. కానీ, కీలకమైన గత రెండు మ్యాచుల్లో అతడి 'మిస్టరీ' బౌలింగ్‌ను ప్రత్యర్థి బ్యాటర్లు ఛేదించారు. తన స్పెషలిస్ట్ డెలివరీ అయిన 'గూగ్లీ' కూడా వర్కౌట్ కావడం లేదు. ఎనిమిది మ్యాచుల్లో 28 ఓవర్లు వేసిన వరుణ్ ఏకగా 248 పరుగులు ఇచ్చాడు. సూపర్-8 నుంచి వరుణ్ నుంచి మెరుగైన బౌలింగ్ బయటకు రాలేదు. దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ వికెట్ తీశాడు కానీ, భారీగా పరుగులు సమర్పించాడు. సెమీస్‌లోనే కీలకమైన జోస్ బట్లర్‌ను బౌల్డ్ చేసిన వరుణ్.. తన నాలుగు ఓవర్ల కోటాలో ఒక్క వికెట్ మాత్రమే తీసి ఏకంగా 64 పరుగులు ఇచ్చేశాడు. వరుణ్ బౌలింగ్‌లో యువ క్రికెటర్లు బెతెల్, డేవాల్డ్ బ్రెవిస్ భారీ షాట్లతో విరుచుకుపడ్డారు. పవర్ ప్లేలో ప్రభావవంతంగా ఉండే వరుణ్... తేలిపోవడం అభిమానులను నిరాశకు గురిచేసింది. ఫైనల్‌కు వేదిక అయిన అహ్మదాబాద్ పిచ్ బౌలింగ్‌కు అనుకూలం. అక్కడ తన నాలుగు ఓవర్ల కోటాలో కనీసం మూడు వికెట్లు తీస్తే కివీస్‌పై విజయం సాధించడంతోపాటు టైటిల్‌ను సొంతం చేసుకోవడం తేలికే.

టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌కు వరుసగా రెండోసారి టీమ్‌ఇండియా చేరుకుంది. అంతా సంతోషం. ఇప్పటి వరకు ఎన్ని లోటుపాట్లు ఉన్నా ఈ స్టేజ్‌కు వచ్చేశాం. కానీ, ఫైనల్‌లో ఒక్క పొరపాటు చేసినా కప్ చేజారే ప్రమాదం లేకపోలేదు.

చివరిగా: కేవలం వీరిద్దరే కాదు.. ఫైనల్ మ్యాచ్‌లో బరిలోకి దిగే ప్రతి భారత క్రికెటర్ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలి. శివమ్ దూబె బ్యాటింగ్‌లో అదరగొడుతున్నా.. బౌలింగ్‌లో ఇబ్బంది పడ్డాడు. స్లో బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లకు సవాల్ విసరాలనుకొని పరుగులు సమర్పించాడు. అర్ష్‌దీప్ కూడా ధారాళంగా పరుగులు ఇచ్చాడు. జస్‌ప్రీత్ బుమ్రాకు అండగా నిలవాల్సిన బాధ్యత బౌలింగ్ విభాగంపై ఉంది.

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131